నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం 1 మార్చి 2023



దూల్మిట్ట చెరువులో 15 కిలోల చేపలు



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రంలోని ఊర చెరువులో ముదిరాజులు బుధవారం చేపలు పట్టడంతో ఒక్కో చేప 15 కిలోలు పెరగడంతో ముదిరాజులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజుల అభివృద్ధి కోసం సబ్సిడీపై ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడంతో ఉచితంగా ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లలు ఒక్కొక్క చేప పిల్ల 15 కిలోల సైజులో పెరగడంతో ముదిరాజు కులస్తులు ఆనందం వ్యక్తం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతరాజు లింగం ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు

పశు సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాస శ్రీనివాస్

నవ తెలంగాణ -గజ్వేల్



పశు సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మండల జడ్పిటిసి పంగ మల్లేశం అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య కేంద్రం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ సెక్రటరీ జాన్వెస్లీ,గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మసపకా యాదగిరి, బాలకిషన్, మతిన్, నర్సింలు, పత్తి బాబు, ప్రవీణ్, రూబెన్, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ ఆనందం, పైశువైద్యాధికారి శ్వేత, కృష్ణ మూర్తి, హరిప్రసాద్, బీఆర్ఎస్ నాయకులు రమేష్ గౌడ్, సాయిరెడ్డి, అహ్మద్, నిజామోద్దీన్, రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మంటల్లో కలుస్తున్న ప్రాణాలు



- పారిశ్రామిక వాడల్లో అగ్ని ప్రమాదాలు
- నైపుణ్యంలేని కార్మికులతో పని చేస్తున్న యాజమాన్యాలు
- తనిఖీలు పట్టని కార్మిక, ప్యాక్టరీస్ శాఖలు
- ఎండాకాలంలో ప్రమాదాలతో జరభద్రం
- ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు శూన్యం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి పారిశ్రామిక జిల్లాగా పేరుగాంచింది. పారిశ్రామిక అభివృద్ధి సాధించడం హర్షించదగిందే. యాజమాన్యాలు, అధికారుల నిర్లక్ష్యంతో జరిగే ప్రమాదాల వల్ల ప్రాణనష్టం వాటిల్లడం బాధాకరం. పారిశ్రామిక వాడలుగా ఉన్న పటాన్‌చెరు, గడ్డపోతారం, పాశమైలారం, బొల్లారం, ఖాజీపల్లి, బొంతపల్లిలో వేలాది సంఖ్యలో రసాయన, ఇతర పరిశ్రమలున్నాయి. కంపెనీల యాజమాన్యాలు సరైన నిబంధనలు పాటించకపోవడంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి. ముఖ్యమైన ప్లాంట్లల్లో నైపుణ్యం లేని కార్మికులు, ఉద్యోగులతో పని చేయించడం కారణంగా ప్రమాదాలు తరచూ జరుగుతున్నాయి. తక్కువ జీతాలకే లభించే అన్‌స్కిల్డ్ కార్మికులతో పని చేయిస్తున్నారు. మిథాయిల్ లీకేజీలు, రియాక్టర్లు పేలడం, ఒపేన్‌ఎయిర్ వదలడం వల్ల రసాయన పరిశ్రమల్లో అగ్నిప్రమాదాలు అధికంగా జరుగుతుండడంతో ప్రాణనష్టం వాటిళ్లుతోంది. జనవరి, ఫిబ్రవరి మాసాల్లో ఎండాకాలంలో ఎక్కువ ప్రమాదాలు జరిగాయి. జిన్నారం మండలంలోని లీఫార్మా, ఖాజీపల్లిలో అగ్ని ప్రమాదం జరిగింది. జనవరి 5న మైలాన్‌లో అగ్ని ప్రమాదం జరగడంతో ముగ్గురు కార్మికులు చనిపోయారు. ఇందులో ఇద్దరు కాంట్రాక్టు కార్మికులున్నారు. కేకులేలో జరిగిన ప్రమాదంలో ఐదుగురికి గాయాలయ్యాయి. మోల్‌టెక్‌లో సంభవించిన ప్రమాదంలో ఒక కార్మికుడు మరణించాడు. గ్లాస్ కంపెనీలో జరిగిన ప్రమాదంలో హమాలీ వర్కర్ చనిపోయాడు. 15 రోజుల్లో జరిగిన మూడు ప్రమాదాల్లో ఐదుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. బొంతపల్లి దగ్గర ఓ కంపెనీలో ప్రమాదం జరిగి గాయాలపాలయ్యారు. ఐడీఏ బొల్లారం, బొంతపల్లి, పటాన్‌చెరు వంటి ప్రాంతాల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇంత జరుగుతున్నా కార్మిక శాఖ అధికారులు పట్టనట్లే ఉంటున్నారు. ప్యాక్టరీస్ తనిఖీ చేయాల్సిన అధికారులు చుట్టపుచూపుగా వెళ్లొస్తున్నారు. ప్రమాదం జరిగాక హడావుడి చేసి చేతులు దులిపేసుకుంటున్నారు.



మంటల్లో కలుస్తున్న ప్రాణాలు

అగ్ని ప్రమాదాలతో కార్మికుల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. ఇప్పటి వరకు జరిగిన ప్రమాదాల వల్ల పదుల సంఖ్యలో కార్మికులు మృత్యువాత పడ్డారు. గడ్డపోతారంలో 10 ప్రమాదాలు జరగగా 8 మంది మృతి చెందారు. 40 మంది గాయపడ్డారు. బొల్లారం ఏరియాలో 13 ప్రమాదాలు సంభవించగా 10 మంది చనిపోయారు. 65 మంది కార్మికులు గాయాలపాలయ్యారు. పటాన్‌చెరు ఏరియాలో 25 అగ్ని ప్రమాదాలు జరిగాయి. వీటిల్లో 15 మంది కార్మికులు చనిపోయారు. మరో 19 మంది కార్మికులు గాయాలపాలయ్యారు. ఖాజీపల్లిలో 5 ప్రమాదాల్లో నలుగురు చనిపోగా 22 మంది గాయాలపాయ్యారు. బొంతపల్లిలో 5 ప్రమాదాలు జరుగగా 8 మంది చనిపోగా 15 మంది గాయాలపాలయ్యారు.

నివారణ చర్యలు శూన్యం

పరిశ్రమల్లో అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందుస్తు చర్యలు తీసుకోవడంలో యాజమాన్యాలు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నాయి. రసాయన పరిశ్రమల్లో నైపుణ్యం లేని కార్మికులతో పనిచేయిస్తున్నారు. ఎక్కువ జీతాలివ్వాల్సి వస్తుందనే నెపంతోనే అన్‌స్కిల్డ్ లేబర్‌తో ముఖ్యమైన ప్లాంట్లల్లో పని చేయిస్తున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు తగిన ఫోమ్, ఫైర్ వాహనాలను అందుబాటులో ఉంచుకోకపోవడంతో తీవ్రనష్టం వాటిళ్లుతోంది. ప్రమాదాలు జరిగితే గుట్టుగా ఉంచుతున్నారు. పోలీసుల్ని కూడా రానివ్వకుండా అడ్డుపడుతున్నారు. ప్రమాదాల్ని నివారించేందుకు సరిపడా అగ్ని మాపక సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవడం లేదు. ప్రమాదాలు జరినప్పుడే హడావుడి చేసి తర్వాత పట్టించుకోవడం లేదు.

> రియాక్టర్లు ఎప్పుడు పేలుతయో తెల్వదు. కంపెనీలో ప్రమాదం ఎక్కడ జరుగుద్దో తెల్వదు. మంటలు ఎప్పుడు ఎగసిపడతాయో అదీ తెల్వదు. ప్రమాద జరిగిందో ఆ మంటల్లో కాలి ప్రాణాలు బూడిదవ్వాల్సిందే. పారిశ్రామిక వాడల్లో అగ్ని ప్రమాదాలు తరచూ జరుగుతుండడంతో కార్మికులు భయం గుప్పిట్లో వణికిపోతున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నా కార్మిక శాఖ, ప్యాక్టరీస్ తనిఖీ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. నైపుణ్యం లేని కార్మికులతో పని చేయించడం, నిబంధనలు పాటించకపోవడం, ప్రమాదాల నివారించేందుకు ప్రత్యేక సిబ్బంది లేకపోవడంతోనే అధికంగా ప్రాణనష్టం వాటిళ్లుతోంది.

నిర్లక్ష్యం తగదు



పరిశ్రమల్లో ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవడంలో యాజమాన్యాలు నిర్లక్ష్యం చేయకూడదు. రసాయన పరిశ్రమల్లో నైపుణ్యం ఉన్న వాళ్లతోనే పని చేయించాలి. లాభాలపై ఉన్న శ్రద్ధ కార్మికుల ప్రాణాల మీద చూపని యజమానుల వైఖరి వల్లనే ప్రమాదాలు జరుగు తున్నాయి. ప్యాక్టరీస్, కార్మిక శాఖ అధికారులు రెగ్యులర్‌గా తనిఖీలు చేయాలి. నిబంధనలు పాటించని వాళ్లపై చర్యలు తీసుకోవాలి. కేసులు నమోదు చేసి శిక్షించాలి. ప్రాణాలు కోల్పోయిన, గాయాలపాలైన కార్మికుల్ని ఆదుకోవడంలేదు. వందలాది కార్మికుల కుటుబాలు వీధిన పడుతున్నాయి.

– కె.రాజయ్య, సీఐటీయూ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు

చర్యలు తీసుకుంటున్నాం

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నాం. ఫ్యాక్టరీస్ నిబంధనల్ని పాటించాలి. తనిఖీలు చేస్తున్నాం. ప్రమాదాలు జరిగిన వెంటనే పరిశీలించి లోపాలుంటే చర్యలు తీసుకుంటున్నాం. నిబంధనలు విధిగా పాటించాలి.

– ప్రవీణ్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, సంగారెడ్డి

క్రీడాప్రాంగణాలు అద్భుతం



నవతెలంగాణ-ములుగు

తెలంగాణ రాష్ట్రంలో నర్సరీలు, క్రీడాప్రాంగణాలు, పల్లెప్రకృతి వనాలు అద్భుతంగా ఉన్నాయని మూడు రాష్ట్రాలకు చెందిన అధికారులు అన్నారు. ములుగు మండల కేంద్రంలోని నర్సరీని, క్రీడాప్రాంగణాన్ని మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి, జడ్పిటిసి నర్సంపల్లి జయమ్మ అర్జున్ గౌడ్, ఎంపీటీసీ బొడ్డు ప్రవీణ్, సెక్రెటరీ శాంతితోపాటు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ కొండపాక

కొండపాక గ్రామానికి చెందిన ఇద్దరికీ మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను తెలంగాణ జాగృతి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు అనంతల ప్రశాంత్ మంగళవారం అందజేశారు. కొండపాక కు చెందిన బిజగామ కనకవ్వ, ఆరుట్ల మైసమ్మకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి.

ప్లాస్టిక్ వస్తువులు వాడితే చర్యలు



నవతెలంగాణ-మద్దూరు

కిరాణా షాప్‌లలో ప్లాస్టిక్ వస్తువులు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రేబర్తి పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ అన్నారు. మంగళవారం గ్రామంలోని కిరాణా షాప్ యజమానులకు నోటీసులు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు కిరాణా షాపులలో ప్లాస్టిక్ వస్తువులు వాడ రాదని ఆయన తెలిపారు కిరాణా షాప్ లో ప్లాస్టిక్ వస్తువులు కవర్లు గిలాసలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడి గల్లంతు



– గాలింపులో మృతదేహం లభ్యం

నవతెలంగాణ-బెజ్జంకి

తోటపల్లి ఆన్ లైన్ రిజార్వయర్‌లో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు గల్లంతైన ఘటన మండల పరిధిలోని దాచారం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం... రెడ్డబోయిన పోచయ్య(68) చేపలు పట్టుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం సాయంత్రం సమయంలో తోటపల్లి ఆన్ లైన్ రిజార్వయర్‌లో తెప్పపై చేపల వేటకు వెళ్లిన క్రమంలో వీచిన గాలి దాటికి తెప్ప బోల్తాపడడంతో మత్సకారుడు అదుపుతప్పి నీటిలో పడిపోయాడు. పలువురు మత్స్యకారులు గమనించి మత్స్యకారుడి కోసం గాలించారు. సమాచారం తెలుసుకున్న పోలిసులు ఘటన స్థలాన్ని చేరుకుని గల్లంతైన మత్స్యకారుడి ఆచూకీ కోసం చర్యలు చేపట్టగా మృతదేహం లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు.

ఎల్లారెడ్డిపేటలో 161 మందికి కంటి పరీక్షలు

నవతెలంగాణ-తొగుట

ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని వైద్య అధికారి డాక్టర్ రాధాకిషన్ సూచించారు. మంగళవారం మండలంలోని ఎల్లారెడ్డిపేట గ్రామంలో 5వ రోజు కంటి వెలుగు కార్యక్రమంలో 161 మందికి కంటి పరీక్షలు నిర్వహించారని తెలిపారు. ఇందులో 9 మందికి మోతిబిందు,10 మందికి కంటిపై పొర ఉందని, ఒకరికి మెల్ల కన్ను ఉన్నట్లు గుర్తించమన్నారు.30 మందికి దగ్గరి చూపు కోసం కంటి అద్దాలు,23 మందికి రెండు రకాల అద్దాలు ఆదార్ కోసం పం పించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కంటి డాక్టర్, సూపర్వే జర్ శ్యామల,అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్త లు,విఆర్ ఎలు తదితరులు పాల్గొన్నారు.

ఎజెండాలో మా వార్డు సమస్యలు పెట్టరా?

ఇకనుంచి సమావేశాలను అడ్డుకుంటాం



నవ తెలంగాణ -గజ్వేల్

'ఎజెండలో మా వార్డు సమస్యలు పెట్టకుండా... మమ్ములను సంప్రదించకుండా సమావేశాలు పెట్టడం విడ్డూరమని 13 మంది కౌన్సిలర్ సభ్యులు మండిపడ్డారు. మంగళవారం సాయంత్రం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ రోజురోజుకు వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఎజెండలో తమ వార్డు సమస్యలు లేకపోవడంతోనే తాము బహిష్కరించామని చెప్పారు. మేము సమావేశానికి హాజరు కాకపోవడానికి మున్సిపల్ చైర్మన్ కారణమన్నారు. చైర్మన్ ఇష్టారాజ్యంగా సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. తమ వార్డు అభివృద్ధికి అడ్డుపడుతున్నారని మండిపడ్డారు. అందుకే మున్సిపల్ సమావేశానికి తాము హాజరు కాలేకపోయామన్నారు. ఇకనుండి సమావేశాలను అడ్డుకుంటామని వారు హెచ్చరించారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి
- పాదయాత్ర ముగింపు సభకు తరలిన కార్మికులు

నవతెలంగాణ-రామాయంపేట





పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమణి హెచ్చరించారు. 15 రోజులుగా జరుగుతున్న పంచాయతీ కార్మికుల పాదయాత్ర ముగింపు సభ, హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద జరుగుతుండగా, ఈ కార్యక్రమానికి రామయంపేట మండలం నుండి పెద్ద ఎత్తున పంచాయతీ కార్మికులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సిబిటియు జిల్లా ఉపాధ్యక్షురాలు బాలమని మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 25 వేల రూపాయలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. అలాగే ఈఎస్ఐ, పిఎఫ్ తో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రాణాలను లెక్క చేయకుండా మురికి పనులు చేస్తున్న పంచాయతీ కార్మికులకు సరైన వేతనాలు, సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎంతోమంది పంచాయతీ కార్మికులకు 6 నెలలుగా వేతనాలు అందడం లేదని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు కార్మికులను వేధింపులకు గురి చేయడం సరికాదన్నారు. వారితో వ్యక్తిగత పనులను చేయించుకోవడం ఆపాలని ఆమె డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు రమేష్, రాములు, ఎల్లం, శ్రీశైలం, ఇందిరా, ప్రమీల, బాబాయ్, స్వామి పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల నర్సయ్య డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన పాదయాత్ర మంగళవారం ముగించుకొని ఇందిరా పార్క్ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు 26 వేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలన్నారు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు గుర్తింపు కార్డులు, పిఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా వంటి సౌకర్యాలను కల్పించాలన్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

జిల్లా ఏర్పడ్డాక అభివృద్ధిలో ముందంజ

మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

నవతెలంగాణ-మెదక్‌టౌన్



నూతనంగా మెదక్ జిల్లా ఏర్పడ్డ తరువాత అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు దూసుకెళుతున్నదని మెదక్ శాసనసభ్యురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. చక్కటి విశాలమైన రహదారులతో పాటు, రహదారుల కిరువైపులా మొక్కలతో మెదక్ పట్టణాన్ని సుందరీకరిస్తున్నామని తెలిపారు. త్వరలో రూ.10 కోట్ల వ్యయంతో గోసముద్రాన్ని సుందరీకరిస్తూ పెద్దల, పిల్లలకు ఆహ్లాద వాతావరణాన్ని కల్పించేలా పార్కులు ఏర్పాటు చేయనున్నామన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ చంద్ర పాల్ అధ్యక్షతన జరిగిన 2023-24 సంవత్సరపు మునిసిపల్ బడ్జెట్ సమావేశానికి కలెక్టర్ రాజర్షి షా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, మునిసిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, కమిషనర్ జానకి రామ్ సాగర్‌లతో కలిసి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా 20 కోట్ల 51 లక్షల 89 వేల రూపాయలతో రూపొందించిన 2023-24 సంవత్సరపు అంచనా బడ్జెట్ ను ఆమోదిస్తూ నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి త్వరలో రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మరిన్ని నిధులు మంజూరు చేసే అవకాశమున్నందున బడ్జెట్ అంచనాలను మరో 10 కోట్లు పెంచుతూ ఆమోదించుటకు సమావేశం తీర్మానించింది. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంలో బల్దియాను అన్ని విధాల అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. సుభాష్ రోడ్ , నస్కల్ రోడ్, దాయర రోడ్ విస్తరణ పనులతో పాటు వార్డులలో సి సి రోడ్లు, మురుగు కాలువలు వంటి నిర్మాణ పనులు ప్రాధాన్యత క్రమంలో చేపడతామన్నారు. వర్షపు నీరు ఆగకుండా చూడాలని కమిషనర్‌కు సూచించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ వాస్తవిక బడ్జెట్ రూపొందించామని, ప్రతిపాదించిన అంచనాలకు అనుగుణంగా నిధులు సమీకరించడంతో పాటు నిర్దిష్టమైన పనులు చేపట్టి సకాలంలో ఖర్చు చేయడంలో శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రజలకు సేవ చేయాలనే తపనతో కౌన్సిలర్లు సమావేశంలో అన్ని విషయాలు కూలంకుషంగా చర్చించి సూచనలు ఇవ్వడం సంతోషకరమని అన్నారు. పురపాలక సంఘ సాధారణ సర్వ సభ్య సమావేశంలో పలు ఎజెండా అంశాలను ఆమోదించారు. మునిసిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మునిసిపల్ కమీషనర్ జానకి రామ్ సాగర్, కౌన్సిలర్లు, మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏడుగురితో మున్సిపల్ సమావేశం

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ సాధారణ సమావేశం ప్రతినెలా చివరిలోగా నిర్వహించాలి. మంగళవారం గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశానికి మొత్తం సభ్యులు 20 మంది హాజరు కావాల్సి ఉండగా, కేవలం ఏడుగురు సభ్యులు మాత్రమే హాజరయ్యారు. 13 మంది సమావేశానికి దూరంగా ఉన్నారు. ఏజెండాలో ఉన్న అంశాలను ఆమోదం తెలపాలంటే మెజార్టీ సభ్యులు ఉండాలి. కేవలం ఏడుగురు హాజరు కావడంతో సమావేశాని నిర్వహించి వదిలిపెట్టారు. కేవలం కంటి వెలుగు ఎజెండా కోసం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది. మున్సిపల్ చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టిన 14 మందిలో నాలుగో వార్డ్‌కు చెందిన అర్చన శివకుమార్ మున్సిపల్ సాధారణ సమీశానికి హాజరయ్యారు. వైస్ చైర్మన్ జాకీర్, కమిషనర్ బాలకృష్ణ, కౌన్సిల్ సభ్యులు భాగ్యలక్ష్మి దుర్గా ప్రసాద్, అర్చన శివకుమార్, ఉప్పల మెట్టయ్య, గోపాల్ రెడ్డి, బొగ్గుల చందు, కోఆప్షన్ సభ్యులు విజయలక్ష్మి, ఇస్మాయిల్, షరీఫా ఉమర్, రాజు పాల్గొన్నారు.

సీసీఆర్ సిద్దిపేట సభ్యులకు బాక్‌బోన్ అవార్డులు

సీసీఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు మంచికట్ల అనిల్ కుమార్

నవ తెలంగాణ - సిద్దిపేట



సమాజంలో ప్రభుత్వ శాఖల్లో పారదర్శక, అవినీతిరహిత పాలనే లక్ష్యంగా సీసీఆర్ సైనికులు ముందుకు సాగాలని సీసీఆర్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మంచికట్ల అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. కౌన్సిల్ ఫర్ సిటీజేన్ రైట్స్ మానవ హక్కుల సంస్థ 5 వ జాతీయ స్థాయి సమావేశం సోమవారం సాయంత్రం కర్నూల్ పట్టణంలో జరిగింది. సంస్థ కు వెన్నుముకగా ఉంటూ సమాచార హక్కు చట్టం పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శక పాలన కు రాష్ట్ర స్థాయిలో కృషి చేస్తున్న సభ్యులకు బాక్ బోన్ అవార్డులను ప్రకటించారు. అందులో భాగంగా సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గుండ్ల శివచంద్రం, సెంట్రల్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ అవార్డులను అందజేశారు. ప్రెస్ అండ్ మీడియా విభాగంతో పాటు సంస్థ చేపట్టే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని చేసిన విశేష సేవలు అందిస్తున్న సంస్థ స్టేట్ మీడియా కో ఆర్డినటర్ సాజిద్ కు రెండు విభాగాల్లో ప్రశంస పత్రాలను అందజేశారు. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రభుత్వ శాఖల్లో పారదర్శక పాలనకు కృషి చేస్తున్న తమ లాంటి వారిని గుర్తించి అవార్డులు అందజేయడం ఆనందంగా ఉందని, ఇలాంటి అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు. కార్యక్రమంలో జిల్లా మీడియా కో ఆర్డినటర్‌ఇలియసుద్దీన్, కాళీ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బోధనేతర సిబ్బందికి కనీస వేతనం అమలు చేయాలి

నవతెలంగాణ-జగదేవపూర్



జగదేవ్‌పూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న బోధనేతర కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, కనీస వేతనం ఇవ్వాలని కోరుతూ మార్చి 5వ తేదీన జరుగు రాష్ట్రస్థాయి సదస్సు జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి పిలుపునిచ్చారు. మంగళవారం జగదేవపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలను సందర్శించారు. కస్తూర్బా విద్యాలయాలలో పనిచేస్తున్న కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాసు మాధవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ(కే జీ వి బి) పథకం షెడ్యూలు కులాలు, షెడ్యూల్ తెగల, ఇతర వెనుకబడిన తరగతుల, మైనార్టీ వర్గాలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాల ఆడపిల్లలకు ఆరో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు నాణ్యమైన విద్య అందిచే ఉద్దేశంతో ఈ విద్యాలయాలను ఏర్పాటు చేశారన్నారు. గొప్ప లక్ష్యంతో ఏర్పడ్డ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు నేడు బోధ నేతర సిబ్బంది శ్రమదోపిడికి గురవుతున్నారని అతి తక్కువ వేతనం 9,750 ఇస్తూ 10 నుండి 12 గంటల పని చేయిస్తున్నారని శ్రదోపిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బోధనేతర సిబ్బంది ఏఎన్ఎం, అకౌంటెంట్, అటెండర్, వాచ్ మెన్, కుక్స్, కంప్యూటర్ ఆపరేటర్ ఆర్థికంగా వెనుకబడిన వారాని విరికి ప్రభుత్వం నుండి ఎలాంటి సాకారం అందడం లేదన్నారు. కేవలం ఈ జీతం మీదనే ఆధారపడి బ్రతకాల్సి వస్తుందని కుటుంబాలు జీవనం సాగించడానికి జీతం సరిపోడం లేదని, ప్రభుత్వం వెంటనే జీతాలు పెంచాలని కోరారు. వర్కర్లకి కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ, పెన్షన్, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు దాసరి కళావతి, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు మరాఠీ కృష్ణమూర్తి కస్తూర్బా గాంధీ విద్యాలయ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్‌ను సందర్శించిన ఎన్ఐఆర్‌డీ బృందం

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని దామరకుంట, మర్కుక్ గ్రామాలలో ఎన్ఐఆర్‌డీ బృందం సందర్శించారు. దామరకుం టలోని మర్రికుంట (పెర్కోలేషన్ ట్యాంక్) కూలీలతో పలు విషయాలను అడిగి తెలు సుకున్నారు. గ్రామాలలో ఈజీఎస్ నిధులతో రైతులు నిర్మించిన పశువుల కొట్టాన్ని సందర్శించారు. అనంతరం మర్కుక్ లోని బృహత్ పల్లె ప్రకృతి వనం,రైతు వేదిక,పల్లె ప్రకృతి వనం, శ్మశానవాటిక. ఈజీఎస్ కింద చేపట్టిన పనుల చూసి బృందం సంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్ రాజ్‌కుమార్ (ప్రోగ్రామ్ డైరెక్టర్), టిఎస్ఐఆర్డీ, మున్నావర్ అహమ్మద్, బృందంలో తమిళనాడు, కేరళ, ఎ.పి.కి చెందిన అధికారులు, డీఆర్డీవో కౌసల్యాదేవి, ఎంపీడీవో ప్రవీణ్, ఈసీ రాజు సర్పంచులు అచ్చంగారి భాస్కర్, గాయత్రి బాలనర్సయ్య, టీఏలు సురేష్, స్వామి, పంచాయతీ కార్యదర్శులు మౌన, రోజ తదితరులున్నారు.

హరిదాస్‌పూర్‌లో 'కన్యా వందనం'

నవతెలంగాణ-కొండాపూర్



'ఆడపిల్ల పుడితే హరిదాస్‌పూర్‌లో ఊరంతా ఒకచోట చేరి ఘనంగా వేడుక చేసుకుంటున్నారు. ఈ గ్రామస్తులు మిగతా వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు' అని డీపీవో సురేష్‌మోహన్ అన్నారు. గ్రామంలో ఓ కుటుంబంలోని దంపతులకు మూడో సంతానం కూడా ఆడపిల్లనే పుట్టింది. దీంతో ఆ దంపతులు తీవ్ర నిరాశకు లోనయ్యారు. విషయం తెలుసుకున్న సర్పంచ్ షఫీ వారి వద్దకు వెళ్లి 'ఆడపిల్ల శాపం కాదు. అదృష్టంగా భావించాలి' అని ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు. వారికి పుట్టిన బిడ్డకు పెద్ద వేడుక నిర్వహించారు. గ్రామస్తులంతా ఏకమై ఆ వేడుకలో పాల్గొన్నారు. ఊరంతా స్వీట్లు పంచారు. పుట్టిన పిల్లలకు నూతన వస్త్రాలను, తొట్టెల కార్యక్రమం చేపట్టారు. కన్యావందనం కార్యక్రమానికి డీపీవో సురేష్ మోహన్, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీఓ శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శి రోహిత్ కులకర్ణి, కటకం శ్రీనివాస్, లోకేష్ , రజిని, మంజుల, ప్రసన్న, శాంతి ప్రియ, ప్రమీల, మహిళా సంఘాలు, యువకులు హాజరయ్యారు.

భవిష్యత్తులో బాగుపడాలి

బాలుడిని సన్మానించిన ఎమ్మెల్యే రసమయి

నవతెలంగాణ-బెజ్జంకి



సీఎంఆర్ఎఫ్ చెక్కు ద్వారా తమ కుటుంబానికి ఆర్థిక చేయూతనందించిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను బాలుడు శాలువాతో సన్మానించేందుకు ప్రయత్నించగా.. భవిష్యత్తులో బాగుపడాలి.. చిన్నా.. అంటూ ఆ బాలుడిని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి అభినందించారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు కల్లేపల్లి, గుండారం, నర్సింహుల పల్లి, దాచారం గ్రామాల్లోని లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే రసమయి పంపిణీ చేశారు. ఎంపీపీ నిర్మల,జెడ్పీటీసీ కనగండ్ల కవిత,ఎఎంసీ చైర్మన్ రాజయ్య, మండలాధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు దారం లక్ష్మిచెలుకల సభిత,శెట్టి లావణ్య,ఎలుక లత,పెంటమీదీ శ్రీనివాస్,ఎఎంసీ, పీఏసీఎస్ డైరెక్టర్లు దీటీ రాజు, బాలనర్స్,అనుబంధ కమిటీల నాయకులు మోహన్, సుదర్శన్, గనపురం తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులలో భారీ అవినీతి

– గ్రామసభలో ఉప సర్పంచ్ ఫిర్యాదును తీసుకోని సోషల్ ఆడిట్ డీఆర్పీ

– ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్న ఉప సర్పంచ్ జెల్ల రవీందర్

నవతెలంగాణ-చిన్నకోడూరు



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో లక్షల రూపాయల అవినీతి జరిగిందని చెర్లంకిరెడ్డిపల్లి గ్రామ ఉప సర్పంచ్ జెల్ల రవీందర్ అన్నారు. చిన్నకోడూరు మండలం చెర్లంకిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రాజబోయిన స్వర్ణలత అధ్యక్షతన మంగళవారం గ్రామసభ నిర్వహించారు. ఎంఎస్ఆర్ఈజిఎస్ పథకంలో భాగంగా ఫిబ్రవరి 1,2019 నుంచి మార్చి 31 2022 వరకు జరిగిన ఉపాధి హామీ పనుల నివేదిక సోషల్ ఆడిట్ డీఆర్పీ గ్రామ సభలో చదివి వినిపించారు. ఉపాధి పనులలో లక్షల రూపాయల అవినీతి జరిగిందని ఉప సర్పంచ్ జెల్ల రవీందర్ చర్చకు పట్టుబట్టినా పట్టించుకోకుండా గ్రామసభ ముగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి పనులలో జరిగిన అవినీతిపై పూర్తి స్థాయిలో విచారణ చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సోషల్ ఆడిట్ డీఆర్పీకి వినతి పత్రం ఇచ్చినా కనీసం తీసుకోలేదన్నారు. అవినీతిని కప్పిపుచ్చేలా వ్యవహరించిన అధికారిపై ఫిర్యాదు చేస్తానని ఉప సర్పంచ్ జెల్ల రవీందర్ అన్నారు.

రేవంత్ హాత్‌సే హాత్‌జోడో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి


కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి

నవ తెలంగాణ - సిద్దిపేట



మార్చి 2న సిద్దిపేట జిల్లాలో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టిన హాత్‌సే హాత్‌జోడో కార్యక్రమం ప్రారంభమవుతుందని, కార్యక్రమాన్ని ప్రతి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 2న హుస్నాబాద్ లో హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా రేవంత్ రెడ్డి పాదయాత్ర చేరుకుంటుందన్నారు. సిద్దిపేట జిల్లాలో రేవంత్ రెడ్డి పాదయాత్రతో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం రానుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సీఎం కేసీఆర్ దొరల పాలనకు చమగీతం పాడాలని, అందుకు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. రేవంత్ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని, ప్రతి కార్యకర్త నాయకునికి స్ఫూర్తి నింపుతుందని అన్నారు. ఆయన పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు.

నవతెలంగాణ
సంగారెడ్డి
బుధవారం 01 మార్చి 2023



రూ.2 లక్షల ఎల్ఓసి అందజేత

నవతెలంగాణ-గుమ్మడిదల



అనారోగ్యం బారిన పడి.. వైద్య ఖర్చుల కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారిని ఆదుకోవడంలో ముఖ్యమంత్రి సహాయనిధి ప్రధాన భూమిక పోషిస్తోన్నదని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కు మెరుగైన వైద్య సహాయం కోసం సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రెండు లక్షల రూపాయల ఎల్ఓసిని మంగళవారం ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో జడ్పిటిసి కుమార్ గౌడ్, నాయకులు సద్ది విజయభాస్కర్ రెడ్డి, నక్క వెంకటేశం గౌడ్, మాజీ ఉపసర్పంచ్ టి రాజు, వార్డు సభ్యులు డి లక్ష్మణ్, సంగం శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకుడికి దక్కిన గౌరవం..

నవతెలంగాణ-ఐడీఏ బొల్లారం



ప్రముఖ అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ లయన్స్ క్లబ్ ఉత్తమ అధ్యక్షుడిగా లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగాసిటీ అధ్య క్షులు, బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ లయన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి ఎన్నికయ్యారు. నిత్యం ప్రజల మధ్యే ఉంటు బడుగు బలహీన వర్గాలకు నేనున్నా అంటు సహాయపడుతున్నందున ఆయ న్ను ఈ అవార్డు వరించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం సహాయపడటానికి తనకు ఒక వేదికగా లయన్స్ క్లబ్ దొరకడం తన అదృష్టమన్నారు. తనను ఉత్తమ అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతీ ఒక్క లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యునికి మరియు సభ్యురాలికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆయన్ను క్లబ్ సభ్యులు శాలువా కప్పి అవార్డు ప్రదానం చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మెగాసిటీ సభ్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజులు (మార్చ్ 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ యం.రమణ కుమార్ తెలిపారు. కాబట్టి పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించొద్దని.. ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించాలన్నారు. అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



శనిగల కొనుగోలు కేంద్రం ఏర్పాటు

నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని ఏడాకులపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో శనగల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం శనిగలకు క్వింటాలుకు రూ.5335 మద్దతు ధర ప్రకటించిందన్నారు. రైతులు దళారుల వద్ద మోసపోకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి మంచి ధర పొందాలన్నారు. మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సొసైటీ వైస్ చైర్మన్ శ్రీమతి కాంతమ్మ గారు. ఏడాకులపల్లి గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి శ్రీనివాస్ బి. ఆర్. ఎస్ గ్రామ అధ్యక్షులు జగన్నాథం, రైతు బంధు అధ్యక్షులు ప్రభు పటేల్ ,సొసైటీ డైరెక్టర్లు రాంచందర్, శ్రీనివాస్, మల్లికార్జును పాటిల్ ,సొసైటీ సీఈఓ శ్రీశైలం, రైతులు పాల్గొన్నారు.



రైల్వే బోర్డు సభ్యుడు నాగేశ్వరరావుకు సన్మానం

నవతెలంగాణ-కల్హేర్

భారత రైల్వే బోర్డ్ సభ్యుడిగా నూతనంగా ఎన్నికైన నాగేశ్వరరావును హైదరాబాద్ అమీర్‌పేటలోని సితార గ్రాండ్ హొటల్లో నేషనల్ ఫోరం మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఆల్ ఇండియా గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బాచేపల్లి పిఏసిఎస్ వైస్ చైర్మన్ డి సాయిబాబాగౌడ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం శాలువాతో సన్మానించి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఆర్పిఐ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, సినిమా ప్రొడ్యూసర్ మమతపాల్గొన్నారు.



వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ కాలనీకి చెందిన మాజీ వార్డు మెంబర్ బంగారుగళ్ల శ్రీనివాస్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. చికిత్స నిమిత్తం మమత హాస్పిటల్‌లో అడ్మిట్ అయ్యాడు. అయితే ఆసుపత్రి ఖర్చులకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా.. ఈ విషయం తెలుసుకున్న టీఆర్ఆర్ ఫౌండేషన్ సభ్యులు మంగళవారం రూ.5000 ఆర్థిక సాయాన్ని శ్రీనివాస్‌కు అందజేశారు. ఫౌండేషన్ అధ్యక్షులు టీ.రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహ రెడ్డి,ఉపాధ్యక్షులు కె.లక్ష్మణ్ స్వామి, ఫౌండేషన్ సభ్యులు రాఘవేంద్ర రెడ్డి, బాబు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



చిరుధాన్యాల సాగుపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-జహీరాబాద్

చిరుధాన్యాలను సాగుతో ఆరోగ్యంతోపాటు.. రైతులకు లాభాలు కూడా వస్తాయని టీడీఎస్ చిత్రవేత్త కృష్ణ తేజ అన్నారు. మంగళవారం డీడీఎస్- కె.వి.కె ఆధ్వర్యంలో నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో చిరు ధాన్యాల సాగు మరి యు విలువ ఆధారిత పదా ర్థాల పై ఐదు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని వి.కృష్ణ తేజ ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ఈ సంవ త్సరం అంతర్జాతీయ చిరు ధాన్యాల సంవత్సరంగా కేంద్రం గుర్తించినందుకు.. ఇంకా ఎక్కువ విస్తీర్ణంలో చిరు ధాన్యాల సాగు చేయాలని, కేంద్రం మార్కెట్ ధరలు పెంచే అవకాశం ఉందన్నారు. వాణిజ్య పంటల సాగు మరియు రసాయ నాలతో వాతావరణంలో మార్పులతోపాటు ప్రజలు అనా రోగ్యానికి గురవతున్నారన్నారు. కాబట్టి చిరు ధాన్యాల లాంటి మంచి ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. సస్యరక్షణ శాస్త్రవేత్త స్నేహలత మాట్లాడుతూ.. రోజు వారి కార్యక్రమాన్ని వివరించి, కలిపి పంటల ప్రాముఖ్యతను వివరించారు. జి.శైలేజ, ఉద్యానవన శాస్త్రవేత్త చిరు ధాన్యాలు తినటం వల్ల ఉండే ఆరోగ్య ఫలితాల గురించి వివరిం చారు. ఇ.స్వామి, భూసార పరిక్ష నిపుణుడు, మట్టి పరిక్ష, మట్టి సేకరణ, ఎరువుల గురించి వివరించారు. ఇందులో భాగంగా కె.వి.కె బృందం, మహిళల రైతులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల్లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు సైన్స్‌లో పలు అంశాలను వివరిస్తూ చేపట్టిన ప్రదర్శనలు ఆకర్షించాయి.


జహీరాబాద్



సంగారెడ్డి


జోగిపేట


సదాశివపేట


న్యాల్‌కల్


కంది

నవతెలంగాణ-జహీరాబాద్

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు సైన్స్ ఫెయిర్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని రావుస్ పాఠశాల ప్రిన్సిపల్ రజిని అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మంగళవారం స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాలలోని రెండో తరగతి విద్యార్థుల నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థుల వరకు వివిధ రకాల్లో రూపొందించిన ప్రదర్శనలను తిలకించారు. 9వ తరగతి చదువుతున్న అభినవరెడ్డి జయశంములు ఏర్పాటు చేసిన రోబోటిక్ పరిజ్ఞా నం, శ్వేత దీక్షిత, అంబికా, సాయికా లు ఏర్పాటు చేసిన కుటుంబ పరిసరాల పరిశుభ్రత గురించి చేపట్టిన ప్రదర్శన మూడో తరగతి చదువుతున్న అంబికా, రాజు, నదీమ్లు చేప ట్టిన మట్టితో ఇండ్ల తయారీ లాంటివి అందరినీ ఆకట్టుకున్నాయి. సెల్ టవర్ల నిర్వహణ సెల్ యొక్క ప్రాము ఖ్యతను మూడో తరగతి విద్యార్థిని అందరినీ తెలియ పరచడం ఆకట్టుకుంది. అనంతరం జీవిత రంగాల్లో రాణించిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ వినయ్, అధ్యాపకులు జీవన్, విజయలక్ష్మి, రాచన్న, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను, సృజనాత్మకతను వెలికి తీసేయడానికి సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయో గపడుతుందని న్యాల్‌కల్ జెడ్పీటీసీ బి.స్వప్న, ఎంఈఓ మారుతి రాథోడ్ అన్నారు. మంగళవారం రేజింతల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశా లలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై సర్పంచ్‌తో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకత పెంచేందుకు సైన్స్ ఫెయిర్ లాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులకు పాఠ్యాంశం సులభంగా, అర్థవంతంగా ఎక్కువ రోజులు గుర్తు ఉండేలా సైన్స్ ఫెయిర్ దోహదపడుతుందన్నారు. కాగా వారినిహెచ్ఎం సఫియా సుల్తానా శాలువాతో సన్మానించారు. సర్పంచ్ కుతుబుద్దీన్, హెచ్ఎం సఫియా సుల్తానా, లాలయ్య, ఉపాధ్యాయులు కృష్ణ కుమార్, నజీర్, జ్యోతి, సీఆర్పీలు రవి, విద్యార్థులు గ్రామస్తులు ఉన్నారు.

సదాశివపేట : సదాశివపేట పట్టణంలోని రైజింగ్ కిడ్స్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో భౌతిక శాస్త్రవేత్త సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు తమ అభిరుచులకు తగ్గట్టుగా ఎంతో ప్రతిభ కనబరుస్తూ సైన్స్, మాథ్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రదర్శనలో విద్యార్థులు అంతరిక్ష కేంద్రన్ని,పూర్వకాల ఆచారాలు పద్ధతులు,వ్యవసాయం, ప్రాచీనకాలం నుండి ఇప్పటి వరకు మార్పులు ప్రదర్శనలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ.. సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న సందర్భంగా నేషన ల్ సైన్స్ డే జరుపుతున్నట్టు తెలిపారు. తమ విద్యార్థులు అంతటి ప్రతిభ విజ్ఞానంలో ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు.

సంగారెడ్డి : సంగారెడ్డి పట్టణంలోని స్థానిక శాంతినగర్‌లో గల సెయింట్ ఆంథోనీస్ హై స్కూల్‌లో ఘనంగా నేషనల్ సైన్స్ డే నిర్వహించారు. సెయింట్ ఆంథోనీస్ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఈ.కరుణాకర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఈ.అరుణా రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ హెడ్ ఈ.జయబాల రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ ఈ.విజయ కుమార్ రెడ్డిలు డాక్టర్ సర్.సి.వి.రామన్ చిత్రపటం ముందు జ్యోతి ప్రజ్వలన గావించి, పటాన్ని పూల మాలతో అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు వివిధ నమూనాలు ప్రదర్శించారు. విద్యార్థులు తల్లిదండ్రులు ఎంతగానో నమూనాలు ఆకట్టుకున్నాయి. నేషనల్ సైన్స్ డే, స్టూడెంట్ ఎల్ఈడి కాన్ఫరెన్స్-2 విద్యార్థులకు ఎంతో ఉపయోగపడిందన్నారు. విజ్ఞాన శాస్త్రం సరిగ్గా ఉపయోగించుకుంటే పురోగతి, సరిగ్గా ఉపయోగించకుంటే అవుతుంది అధోగతి అన్నారు. నేషనల్ సైన్స్ డే రావన్స్ ఎఫెక్ట్‌కుగానూ నోబెల్ బహుమతి పొందిన ఫిబ్రవరి 28ను, జాతీయసైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

కంది : మండలంలోని చేర్యాల జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ సైన్స్ మోడల్స్‌ను ప్రదర్శించారు. సైన్స్ షో అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఉపాధ్యాయులు సైన్స్ డే ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు సైన్స్ ప్రాముఖ్యతను తెలియ చేసే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహి ంచారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ వెంకట రాజయ్య మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకో వాలని,మూఢ విశ్వాసాలకు దూరంగా ఉండి,శాస్త్రీయ దృక్ప థాన్ని అలవర్చుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సోమ శేఖర్, ప్రభు, జగన్మోహన్ రెడ్డి, లక్ష్మయ్య స్వప్న పాల్గొన్నారు.

జోగిపేట : సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జోగిపేట ఐపీఎస్ పాఠశాలలో సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు చక్కటి ప్రాజెక్టులను తయారు చేసి వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమాన్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరి ంటెండెంట్ రమేష్, లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ ఆకుల రాంబాబు లు ప్రారంభించారు. చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై కలెక్టర్ సమీక్ష

నవతెలంగాణ-సంగారెడ్డి



గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో భాగంగా ప్రతి గ్రామంలో ఉన్న యాక్టివ్ వేజ్ సీకర్స్‌లో కనీసం 50 శాతం మందికి ఉపాధి పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పంచాయతీ కార్యదర్శిలకు ఆదేశించారు. మంగళ వారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి, పంచాయతీ శాఖల అధికారులతో పటాన్చెరు జహీరాబాద్ ఆందోల్ నియోజకవర్గాలకు సంబంధించి గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో లేబర్ మొబలైజేషన్, పనుల గుర్తింపు, షెల్ఫ్ ఆఫ్ వర్క్స్, గ్రామపంచాయతీ ట్యాంకర్ల వినియోగం, నర్సరీలు, మొక్కల నిర్వహణ, తదితర అంశాలపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో యాక్టివ్ వేజ్ సీకర్స్‌లో కనీసం 50 శాతం మందికి తప్పనిసరిగా ఉపాధి హామీ చట్టంలో పనులు కల్పించాలన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ సెక్రటరీ లు సమన్వయంతో పనిచేయాలన్నారు.

ప్రస్తుతం పనులు చేసే సీజన్ అని, ముందుగా పనులు గుర్తించి, ఎస్టిమేషన్ చేసి ప్రతిపాదనలు పంపితే, వెంటనే పనులు మంజూరు చేస్తారన్నారు. శ్రమ శక్తి సంఘాలకు పనులు ఇవ్వడం, చేసిన పనులకు మెజర్మెంట్ చేసి పే ఆర్డర్ జనరేట్ చేసి, పేస్లిప్స్ ఇవ్వాలన్నారు. పనులు పూర్తయిన చోట వర్క్ సైన్ బోర్డ్స్ పెట్టాలని తెలిపారు.ఏ పనులు కావాలో వాటిని గుర్తించాలని,ఎప్పుడూ 20 పనులు షెల్ఫ్‌లో ఉండాలన్నారు. కూలీలకు వెజ్ రేట్ పెరిగేలా పనులు జరగాలన్నారు. ఎంపీడీవోలు, ఎంపీ ఓలు ఎప్పటికప్పుడు ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రటరీలతో సమావేశాలు నిర్వహించాలని, ఆయా అంశాలపై సమీక్షించాలని సూచించారు. లేబర్ మొబలైజేషన్ బాగా చేస్తున్న ఎంపీడీవోలను, ఎంపీ ఓలను, పంచాయతీ కార్యదర్శులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. లక్ష్యాన్ని సాధించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతి గ్రామ పంచాయతీలోని నర్సరీలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి బ్యాగులో మొక్క ఉండాలని, ఆ మొక్కల కు సంబంధించిన బోర్డు ఉండాలన్నారు.హరితహారంలో నాటిన మొక్కల సంరక్షణ సజావుగా ఉండాలన్నారు. మొక్కలను సంరక్షిస్తే మొక్క చెట్టై మనల్ని రక్షిస్తుందని కలెక్టర్ హితవు పలికారు. గ్రామపంచాయతీలలోని ట్యాంకర్స్ ద్వారా ప్రతి వారం అన్ని గ్రామ పంచాయతీలలో మొక్కలకు వాటరింగ్ చేయాలని స్పష్టం చేశారు. కనీసం ప్రతివారం 10 నుండి 15 ట్యాంకర్ల ను మొక్కలకు వాటరింగ్ కోసం వినియోగించాలన్నారు. వందశాతం పన్ను వసూలు కావాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో ఎల్లయ్య, డిఆర్డిఓ శ్రీనివాసరావు, డిపిఓ సురేష్ మోహన్, డీఎల్పిఓలు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, ఏపీవోలు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.



కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-అమీన్‌పూర్

మండల తహసీల్దార్ కార్యాలయంలో అమీన్పూర్ మున్సిపల్ తో పాటు, మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 26 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ ద్వారా మంజూరైన 26 లక్షల రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసి ధన్యవాదాలు తెలిపిన నాయకులు



నవతెలంగాణ-కోహీర్

మండలంలోని బడంపేట గ్రామంలో గల శ్రీ రాచన్న స్వామి మరియు భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి దేవస్థానంలో ఇటీవలే జరిగిన బ్రహ్మోత్సవాలకు నాయకుల ఆహ్వానం మేరకు రాష్ట్ర ఆర్థిక మరియు ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు హాజరై స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన విషయం విదితమే. కాగా ఉత్సవాలకు హాజరైనందుకు మంత్రిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో శాసనసభ్యులు మాణిక్ రావు, పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్ సమక్షంలో మంగళవారం బడంపేట గ్రామస్తులు, నాయకులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాచన్న స్వామి వారి ఆలయ ప్రాంగణంలో రూ.రెండు కోట్ల ప్రభుత్వ నిధులతో త్వరలోనే అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. బడంపేట గ్రామానికి మహిళా సమైక్య భవన నిర్మాణానికి రూ.15 లక్షలను మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. పెండింగ్‌లో ఉన్న సబ్ స్టేషన్ పనులను పూర్తి చేయడానికి అధికారులకు ఆదేశాలను జారీ చేశామన్నారు. ఆలయ అబివృద్ధికి సహకరిస్తున్న స్థానిక ఎమ్మెల్యే, ఎంపీని గ్రామస్తులు సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కోహీర్ మండలాధ్యక్షుడు నర్సింలు యాదవ్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, నామ రవికిరణ్, ఆలయ ధర్మకర్తలు రాజు స్వామి, బోయిని జగన్నా, బడంపేట పార్టీ అధ్యక్షులు రఘుపతి రెడ్డి, శివ మూర్తి స్వామి, మాజీ సర్పంచ్ కోహీర్ శంకర్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

రూ.45 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్నారం గ్రామంలో రూ.20 లక్షలతో చేపట్టనున్న యూజీడీ పనులకు శంకుస్థాపన, గుమ్మడిదలలో శనిగలా కొనుగోలు కేంద్రంతో పాటు, హానర్ ల్యాబ్ సౌజన్యంతో రూ.15 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్లు, కానుకుంట గ్రామంలో జీవీఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో పది లక్షల రూపాయలతో చేపడుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు మండల ప్రజా ప్రతినిదులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మంగళవారం శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే నిధులతోపాటు పరిశ్రమల సీఎస్ఆర్ నిధులతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడంతోపాటు, ఆర్థిక అభ్యున్నతికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామన్నారు. గ్రామాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న పరిశ్రమల యాజమాన్యాలకు ఎమ్మెల్యే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ సద్ది ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్ గౌడ్, జెడ్పిటిసి కుమార్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మొహమ్మద్ హుస్సేన్, సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, ఉపసర్పంచ్ మొగులయ్య, వార్డు సభ్యులు కే రవీందర్‌రెడ్డి, ఎస్ జైపాల్‌రెడ్డి, రాము, లలిత, మాజీ సర్పంచ్ సురేందర్ రెడ్డి, ఎంపిటిసి ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ హనుమంత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టి రాజు, మండల వ్యవసాయ సహకార సంఘం చైర్మెన్ నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, ఇంచార్జి సర్పంచ్ మురళి, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

మార్చి 3న సంగారెడ్డిలో జాబ్ మేళా

నవ తెలంగాణ-సంగారెడ్డి

జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో మార్చి 3న జాబ్ మేళా నిర్వహించనున్నట్టు జిల్లా ఉపాధి అధికారి వందన మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 160 ఉద్యోగాల కోసం మార్చి 3న ఉదయం 11 గంటల నుండి 2 గంటల వరకు సంగారెడ్డి బైపాస్ రోడ్డులో గల పాత వెలుగు ఆఫీ స్‌లోని జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నామన్నారు. ఎస్బిఐ లైఫ్ కంపెనీలో10, డెవలప్మెంట్ మేనేజర్ 25, నారీ శక్తి మహిళా ఉద్యోగినులు 25, ఉద్కర్ష పురుష ఉద్యోగులు 100, లైఫ్ మిత్ర ఉద్యోగాలు ఉన్నాయన్నారు. అభ్యర్థుల వయస్సు 25 నుండి 45 ఏండ్ల లోపు ఉండాలని.. ఎస్ఎస్సి, గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యు యేట్ విద్యార్హతలు గలవారు అర్హులన్నారు. వేతనం రూ.1 5 వేల నుండి 45 వేల వరకు ఉంటుందన్నారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు 3న నిర్ణీత సమయంలోగా నేరుగా జాబ్ మేళాకు హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 08455-271010 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ప్రముఖ పుణ్యక్షేత్రంగా సిద్ధి గణపతి ఆలయం



నవతెలంగాణ-పటాన్‌చెరు

మండల పరిధిలోని రుద్రారం గ్రామ శివారులో స్వయంభూగా వెలసిన గణేష్ గడ్డ శ్రీశ్రీశ్రీ సిద్ధి గణపతి ఆలయం రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేయనున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. ఆలయ ఆవరణలో అయ్యప్ప, శివుడు, ఆంజనేయ స్వామి మాలధారణ స్వాముల కోసం రూ.50 లక్షల సొంత నిధులతో చేపడుతున్న ధ్యాన మందిరం స్లాబ్ నిర్మాణ పనులను మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రం లోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా సిద్ధి గణపతి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తునామన్నారు. త్వరితగతి భవనం పనులు పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు పాండు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహా రెడ్డి, ఆలయ ఈఓ మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే..

పటాన్ చెరు మండలం పోచారం గ్రామంలో మంగళవారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు అమ్మవారి కృపతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, నాయకులు వెంకట్ రెడ్డి, అఫ్జల్, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



డయల్ యువర్ ఆర్ఎం విజ్ఞప్తుల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-సంగారెడ్డి

మంగళవారం నిర్వహించిన డయల్ యువర్ ఆర్ఎంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారానికి కృషి చేస్తానని రీజినల్ మేనేజర్ ఎస్. సుదర్శన్ అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాంతీయ కార్యాలయం సంగారెడ్డిలో మంగళవారం ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమం నిర్వహించారు. రీజినల్ మేనేజర్ ఎస్. సుదర్శన్ ప్రయాణికుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. లింగంపల్లి నివాసి సరస్వతి వెంకటేశ్వర్.. మెదక్ నుండి హైదరాబాద్ వయా పాపన్నపేట్ రేగోడు చికోడ్ బస్సు నడపాలని కోరారు. పెద్ద లింగంపల్లి నివాసి కృష్ణయ్య (సర్పంచ్).. మెదక్ నుండి పెద్ద శంకరంపేట్ నైట్ అవుట్ సర్వీస్ పునరావృతం చేయాలని కోరారు. అల్లాదుర్గ్ మండల్ గడ్డి పెద్దాపూర్ నివాసి ప్రభాకర్ మెదక్ నుండి పెద్ద శంకరంపేట్ వయా గడ్డి పెద్దాపూర్ మీదగా సర్వీస్ నడపాలన్నారు. నాల్కల్ నివాసి సత్యనారాయణ న్యాల్కల్ బస్ స్టేషన్‌లో ప్రయాణికులకు టాయిలెట్స్ కావాలని కోరారు. కంగ్టి గ్రామ నివాసి నారాయణఖేడ్ నుండి కమిటీ నైట్ అవుట్ సర్వీసును పునరావృతం చేయాలని కోరారు. నాగలిగిద్ద మండల్ ముగ్దపూర్ నివాసి తుకారం నారాయణఖేడ్ నుండి బీదర్ వయా నాగలిగిద్ద, మోర్గి, మోరేగామ మీదగా బస్ కావాలని విజ్ఞప్తి చేశారు. సంగారెడ్డి నివాసి గిరి ప్రసాద్ గజ్వేల్ నుండి సంగారెడ్డి వరకు 7 గంటల సమయంలో సర్వీస్ ప్రతిరోజు నడపాలని ఆర్ఎం దృష్టికి తీసుకువచ్చారు. కొత్తపల్లి నివాసి ప్రతాపరెడ్డి మెదక్ నుండి జేబీఎస్‌కు వయా లింగాయపల్లి మీదగా సర్వీసును నడపాలని కోరారు. సిర్గాపూర్ నివాసి అబ్దుల్ రెహమాన్ నారాయణఖేడ్ నుండి పిట్లం వరకు బస్సు నడపాలన్నారు. కాగా ప్రయాణీకులువిజ్ఞప్తులు పరిశీలించి పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించారు.

రైతు వేదికలో రైతులకు అవగాహన



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కల్వకుంట రైతువేదికలో కల్వకుంట, తిప్పనగుల్ల, చౌకత్‌పల్లె రైతులకు వ్యవసాయశాఖ బ్యాంకు అధికారుల ద్వార వ్యవసాయ అంశాల గురించి అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలలో ఎరువులు, చీడపీడల యాజమాన్యం గురించి వ్యవసాయ అధికారి సతీష్ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నూతన పంట రుణాలు, పంట రుణాల పునరుద్ధరణలు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీలత, సీబీఐ ఫీల్డ్ ఆఫీసర్, ఐసీఐసీఐ ఫీల్డ్ ఆఫీసర్, సర్పంచ్ తమ్మన్నగారి కృష్ణవేణి, గ్రామ రైతు బంధు కో ఆర్డినేటర్ రాంచంద్రారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

జీఎంఆర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

కమ్యూనిటీ లైబ్రరీలో విద్యార్థులకు జీఎంఆర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో వివిధ రకాల పోటీలను నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు నేచర్ ఐకాన్ యూత్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నేచర్ ఐకాన్ యూత్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. అనంతరం కమ్యూనిటీ లైబ్రరీలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలను నిర్వహించి, బహుమతులను అందజేశారు. కూచారం గ్రామంలోని కమ్యూనిటీ లైబ్రరీకి ఎలాంటి అవసరమైన సహాయసహకారాలు అందజేస్తున్న వరలక్ష్మి ఫౌండేషన్ ప్రోగ్రాం ఎగ్జిక్యూటీవ్ శ్రీనివాస్‌కు నేచర్ ఐకాన్ యూత్ సభ్యులతో పాటు విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ లైబ్రరీ వాలంటీర్ సాయికిరణ్, నేచర్ ఐకాన్ యూత్ సభ్యులతో పాటు పిల్లలు పాల్గొన్నారు.

పౌర హక్కులపై అవగాహన అవసరం

రూరల్ ఎస్ఐ మోహన్ రెడ్డి



నవతెలంగాణ-మెదక్ రూరల్

రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని రూరల్ ఎస్ఐ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని సందర్భంగా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మెదక్ మండల పరిధిలోని చిట్యాల గ్రామంలో పౌర హక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ. హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వసతి గృహ అధికారి తులసీరామ్ మాట్లాడుతూ.పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందన్నారు. ఒకరు ఇంకొకరిపై వివక్ష చూపితే చట్టారీత్యా నేరం అవుతుందన్నారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అందజేస్తున్న వివిధ రకాల పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశం, ఆర్ఐ నాగరాజు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నవతెలంగాణ-పెద్దశంకరంపేట

మండల పరిధిలోని బద్దారం ప్రాథమిక పాఠశాలలో మంగళవారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యా బోధన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓగా సాయి తేజ, ప్రధానోపాధ్యాయులుగా పవిత్ర ఉపాధ్యాయులుగా వైష్ణవి విజయలక్ష్మి మానస మౌనిక అక్షర మానస. మనస్విని వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రప్రకాష్ ఉపాధ్యాయులు నవనీత శ్వేత. ఆనంద్ పర్యవేక్షించారు

శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మండప నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామ శివారులో వెలసిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం వద్ద మంగళవారం ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి చేతుల మీదుగా శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మండప నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా విశ్వకర్మ మనుమయ సంఘం నాయకులు మాట్లాడుతూ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద యజ్ఞ మండపం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అడిగిన వెంటనే ఎమ్మెల్యే మదన్ రెడ్డి స్వంత నిధుల నుంచి రూ. 6 లక్షలు మంజూరు చేశారన్నారు. అందుకు ఎమ్మెల్యే మదన్ రెడ్డికి తమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా,పెద్ద చింతకుంట సర్పంచ్ శివకుమార్, విశ్వకర్మ మనుమయ సంఘం నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అందరు సహకరించాలి



నవతెలంగాణ-చేగుంట

గ్రామ ప్రజలు, పాలకవర్గం సహకారంతో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్‌లతో పాటు మరింత అభివృద్ధి చేసుకుందామని సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంచికట్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. చేగుంట పట్టణ కేంద్రం ఎన్జీవోఎస్ కాలనీ 14వ వార్డులో మంగళవారం పాలకవర్గంతో కలిసి సీసీ రోడ్ల పనుల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సర కాలంలో ఈ సీసీ రోడ్లు సుమారు రూ.5 లక్షలు, గ్రామపంచాయతీ నిధుల నుంచి పనులు చేపట్టామన్నారు. చేగుంటలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. పదవి కాలం సంవత్సరమే ఉన్నందున, పాలకవర్గం, గ్రామ ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ప్రజలకు ఏ సమస్యలు ఉన్న, తమ వంతు సహకారం అందిస్తామని, తడి పొడి చెత్త రహిత గ్రామంగా తీర్చిదిద్దుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఐత వెంకటలక్ష్మి, రఘురాం, మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రాణి, వార్డు సభ్యులు అన్నం శ్రీలత రవి, కుమార్, సూరిబాబు, వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు రవి, నాయకులు గోట్టాల నరేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అంగన్వాడిల సమ్మె

నవతెలంగాణ-మెదక్ టౌన్

అంగన్వాడి సెంటర్లు, ఐసిడిఎస్‌ను నిర్వీర్యపరిచే విధంగా చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మార్చి 1వ తేది నుంచి సమ్మె నిర్వహించనున్నామని అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అన్నపూర్ణ, నర్సమ్మ తెలిపారు. ఐసీడీఎస్ వ్యవస్థను పటిష్ట పరచాలని, ప్రజలకు విస్తృత సేవలు అందిస్తున్న ఐసిడియస్‌ను కాపాడాలన్నారు. గర్భిణీలకు బాలింతలకు చిన్న పిల్లలకు పోషకాహార లోపంతో ఉన్న మహిళలకు రకరకాల సేవలు అందిస్తున్న అంగన్వాడీల వేతనాలు పెంచాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాటిటి, పెన్షన్స్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నో రకాల సేవలు ప్రజలకు అందిస్తున్న ఐసీడీఎస్‌ను క్రమంగా నిర్వీర్యపరచడానికి ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయన్నారు. అంగన్వాడీ టీచర్లకు భద్రత కల్పించాలని మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా గుర్తించాలని కోరారు. కనీస వేతనాలు రూ. 26 వేలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు. పేద ప్రజలకు పట్టణాల్లో గ్రామాల్లో విస్తృత సేవలు అందిస్తున్న అంగన్వాడి వ్యవస్థను పటిష్ట పరచాలని తెలిపారు. మార్చి ఒకటో తేదీ ప్రాజెక్టు కార్యాలయం ముందు ర్యాలీలు, ధర్నాలు రెండవ తేదీన కలెక్టర్ ఆఫీస్ ముందు వంట వార్పు మూడవ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో అంగన్వాడీ టీచర్ల, మిని టీచర్ల,హెల్పర్లు అందరు తప్పకుండా పాల్గొనాలని కోరారు.

సేవాలాల్ ముగింపు ఉత్సవాలలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

సేవాలాల్ మహారాజ్ జయంతి ముగింపు ఉత్సవాలలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల కేంద్రంలో సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ సేవలాల్ మహారాజ్ జయంతి ముగింపు ఉత్సవాలలో మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని నృత్యం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లోరి రాజు, రైతుబంధు మండల కోఆర్డినేటర్ లక్ష్మారెడ్డి, మోహన్ నాయక్, సుధాకర్ నాయక్, గోపాల్ నాయక్, రాములు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

బోర్ బావిని ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-చిన్న శంకరంపేట

మండలంలోని విలేకరుల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణానికి నీటి ఎద్దడి ఉండడంతో ఇటీవల ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి గోపాల్ రెడ్డి బోరు తవ్వించారు. మంగళవారం బోరు బావికి కొత్త సబ్మర్సిబుల్ మోటర్ బిగించి నీళ్లు తీశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి రాజిరెడ్డి, ఉప సర్పంచ్ జీవన్, వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శివకుమార్, గజగట్లపల్లి ఎంపీటీసీ చంద్రం ప్రసాద్ గౌడ్, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



భూములను తీసుకోవద్దంటూ రైతుల ఆందోళన

- సర్వే పనులను అడ్డుకున్న రైతులు
- ఆత్మహత్యయత్నానికి పాల్పడిన మహిళా రైతు
- వ్యవసాయం చేసుకునే భూములను తీసుకోము : ఆర్డీవో శ్యాంప్రకాష్

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

సాగు చేసుకుని జీవిస్తున్న భూములను తీసుకుంటే తామెలా బ్రతకాలని భూములు తీసుకుంటే ఆత్మహత్యలే శరణ్యమని రైతులు ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. దాంతో ఆర్డీఓ సాగు చేసుకునే వ్యవసాయ భూములను రైతుల సమ్మతి లేకుంటే ఎట్టి పరిస్థితిలో తీసుకోమని రైతులు ఆందోళన చెందవద్దంటూ రైతులకు తెలపడంతో ఆందోళన విరమించారు. తూప్రాన్ మండలం అల్లాపూర్ శివారులో గల 232లో రైతులకు చెందిన భూములను ప్రభుత్వం ల్యాండ్ పూలింగ్‌లో భాగంగా సేకరిస్తుంది. అందుకుగాను సోమవారం ఆర్డీవో శ్యాంప్రకాష్ రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి భూమిని తీసుకోవడానికి రైతుల నుంచి అనుమతిని తీసుకున్నారు. కాగా మంగళవారం రెవెన్యూ సర్వేయర్ అల్లాపూర్ శివారులోని 318 సర్వే నంబర్‌లోని భూమిని సర్వే చేసేందుకు వెల్లారు. అందులో మండలంలోని ఇమాంపూర్ గ్రామానికి చెందిన సుమారు అరవై మంది వరకు రైతులు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. కాగా సర్వే కోసం అధికారులు రావడంతో తమ భూమిని ప్రభుత్వం తీసుకుంటుందనే అనుమానంతో సర్వే పనులను అడ్డుకున్నారు. అందులో ఓ మహిళా రైతు పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. వెంటనే అక్కడ ఉన్న వారు అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది. దాంతో తూప్రాన్ తహశీల్దార్ జ్ఞానజ్యోతి ఘటనా స్థలానికి వెళ్లి రైతులను సముదాయించే ప్రయత్నం చేశారు. ఆర్డీవోకు సమాచారం ఇవ్వడంతో రైతులు ఆర్డీవో కార్యాలయానికి చేరుకుని ఆందోళన చేశారు. దాంతో ఆర్డీవో శ్యాంప్రకాష్ మాట్లాడుతూ రైతుల అనుమతి లేనిదే భూములను తీసుకోమని, వ్యవసాయ యోగ్యం లేకుండా ఉండి రైతులు స్వయంగా ఇవ్వడానికి ముందుకు వస్తే మాత్రమే భూమిని తీసుకుంటామని, రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. రైతులకు చెందిన భూమిని ఎట్టి పరిస్థితిలో తీసుకోమని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఇమాంపూర్ గ్రామానికి చెందిన రైతులు, మహిళలు నాయకులు పాల్గొన్నారు.



కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- ప్రతిరోజు 250 మంది వచ్చేలా అవగాహన
- మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్

అంధత్వాన్ని నివారించడానికి ఏర్పాటు చేసిన ఉచిత కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. కంటి చూపుతో బాధపడుతున్నవారు వెంటనే కంటి పరీక్షలు చేసుకొని అద్దాలు వాడాలని, లేకుంటే చూపు సన్నగిల్లే ప్రమాదముందన్నారు. మంగళవారం హవేళిఘనాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌తో కలిసి ఆకస్మికంగా పరిశీలించి వైద్యులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు పూర్తిగా ఉచితంగా కంటి పరీక్షలు చేస్తూ రీడింగ్ అద్దాలను వెంటనే, ప్రిస్క్రిప్షన్ అద్దాలను ఆర్డర్‌తో పక్షం రోజులలో ఇచ్చే ఈ బృహత్తర కార్యక్రమాన్ని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా అవగాహన కలిగించాలన్నారు. ప్రతి శిబిరానికి రోజు కనీసం 250 మందికి పైగా వచ్చేలా ప్రజలలో అవగాహన కలిగించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చందు నాయక్‌కు సూచించారు. వంద రోజులల్లో 4 లక్షల 70 వేల మందికి కంటి పరీక్షలు చేయాలనే లక్ష్యంతో 40 బృందాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 1,57,253 మందిని పరీక్షించి 18,177 రీడింగ్ అద్దాలను అందించడంతో పాటు 16,964 ప్రిస్క్రిప్షన్ అద్దాలకు ఆర్డర్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి, తహసిల్దార్ నవీన్ కుమార్, సర్పంచ్ సవిత శ్రీకాంత్, కంటి వెలుగు సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



కొత్తపల్లిలో...

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు కంటి పరీక్షలను చేయించుకోవాలన్నారు. అదేవిధంగా కంటికి సంబంధించిన వ్యాధులను గుర్తించి మందులు, కళ్ళ అద్దాలు, కళ్లకు ఏదైనా పెద్ద సమస్య ఉంటే ఉచితంగా హైదరాబాద్‌లోని ప్రముఖ ఆసుపత్రులకు పంపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీరాం, ఎంపీటీసీ జ్యోతి సిద్దిరెడ్డి సర్పంచ్ సంధ్యారాణి సాయిలు, పంచాయితీ కార్యదర్శి విశాల్, ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చిరంజీవి, వార్డు సభ్యులు, గ్రామప్రజలు, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.



నవతెలంగాణ-చేగుంట : రాష్ట్రంలో కంటి వెలుగును ప్రారంభించి ఉచితంగా పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. చేగుంట మండలం చిన్న శివునూరు గ్రామంలో సర్పంచ్ కొటార అశోక్ ఆధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్‌తో కలిసి ప్రారంభించారు. అలాగే ముదిరాజుల సంఘ భవనాన్ని ముదిరాజుల సంఘం అధ్యక్షులు మేకల పరమేశ్, తెలంగాణ క్రీడా ప్రాంగణంను ప్రారంభించారు. అనంతరం గౌడ సంఘం భవనానికి శంకుస్థాపన చేసి, రూ.10 లక్షలను భవనానికి మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మెతుకు శ్రీనివాస్, సర్పంచుల పూర్వం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్, సర్పంచ్ కొటారి అశోక్, ఉప సర్పంచ్ పాక స్వామి, మెదక్ జిల్లా బి ఆర్ఎస్ నాయకులు రంగయ్య, రాజిరెడ్డి, వార్డు సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు, గౌడ సంఘం నాయకులు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం











నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ పట్టణ సమీపంలోని విష్ణు ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. విజ్ఞాన శాస్త్రం దినోత్సవాన్ని పురస్కరించుకొని విష్ణు పాఠశాలలకు చెందిన విద్యార్థులు వివిధ సైన్స్ పరికరాలను తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీవీఆర్ఐటీ కళాశాల ప్రిన్సిపల్ డా.సంజయ్ దూభే మేనేజర్ బాపి రాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జామి, ఉపాధ్యాయులు విశ్వానాథ్ వర్మ , సతీష్ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ముఖ్య అతిధులు కళాశాల పిన్సిపల్ సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను. వివరించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించి వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అతిధులు ప్రశంసించారు.

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మున్సిపల్ కేంద్రంలోని గీతా పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని గీతా పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో విద్యార్థులు స్వయంగా తయారు చేసిన పలు సైన్స్ ఆవిష్కరణలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవెందర్‌గౌడ్ విద్యార్థులు చేసిన ఆవిష్కరణలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీయాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వం నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో భాగంగా టీహబ్, వైహబ్ లాంటి ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ సెంటర్లను ఏర్పాటు చేసి ఎంతో మంది విద్యార్థులు, యువతీ యువకులు భావిఆవిష్కర్తలుగా ఎదిగేందుకు తోడ్పాటును అందిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థులకు మంచి శిక్షణను అందించిన సైన్స్ ఉపాధ్యాయులను యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పి. రామాంజనేయులు, చైర్‌పర్సన్ పి.ఉష, డైరెక్టర్ కొడిప్యాక నారాయణగుప్త, ప్రిన్సిపల్ వెంకటకృష్ణారావ్, ఇంచార్జ్ ప్రిన్సిపల్ ప్రేంరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట : మండల పరిధిలోని నందిగామ గ్రామంలోని గుడ్ షెపర్డ్ పాఠశాలలో మంగళవారం సర్ సి.వి.రామన్ జయంతి సందర్భంగా సైన్స్ ఫెయిర్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని మండల ఎంపీపీ సిద్దరాములు, గ్రామ సర్పంచ్ లద్ద ప్రీతిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్‌తో విద్యార్థులు తమ ప్రతిభతో తయారుచేసిన సైన్స్ పరికరాలను ప్రదర్శించారు. వీటిని ఎంపీపీ, సర్పంచ్ ఎంపీటీసీలు పరిశీలించి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. అద్భుతమైన ప్రదర్శన ఆకట్టుకుందన్నారు. పిల్లల్లో ఉన్న చాకచక్యాన్ని వారి తల్లిదండ్రులకు చూపించడం కోసమే ఈ సైన్స్ పేయిర్‌ను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు చిన్నారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ఎంపీటీసీ సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఆరిఫ్ హుస్సేన్, పాఠశాల ఉపాధ్యాయులు రవి, బాబు, మనీలా, స్రవంతి, సామెల్, రమేష్ ,కవిత, స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-వెల్దుర్తి : విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి సైన్స్ మేళా ఎంతో ఉపయోగపడుతుందని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి అన్నారు మంగళవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సైన్స్ మేళా నిర్వహించారు ఈ సైన్స్ మేళా కార్యక్రమాన్ని ముందుగా ఎంపీపీ స్వరూప రవీందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో వివిధ రకాల పరికరాలతో సైన్స్ విజ్ఞానాన్ని తయారుచేసి ప్రదర్శించారు ఈ సందర్భంగా ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి మాట్లాడారు ఉపాధ్యాయులు పాఠాలు బోధించే సమయంలో సైన్స్ కు సంబంధించిన సబ్జెక్టుపై విద్యార్థులకు ల్యాబ్ లో సైన్స్ పరికరాలను సంబంధిత ఉపాధ్యాయుడు ప్రదర్శించి సైన్స్ పట్ల మక్కువ పెంచాలని సూచించారు. మాసాయిపేట మండల కేంద్రంలో హైస్కూల్ ప్రాంగణంలో విద్యార్థులతో సైన్స్ మేళా నిర్వహించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు సైన్స్ మేళాను స్థానిక తహసీల్దార్ మాలతి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ ఎంఈఓ యాదగిరి, ఎంపీటీసీ సభ్యులు మోహన్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు సాంబయ్యతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

నవతెలంగాణ-టేక్మాల్ : బొడ్మట్ పల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు స్వయంగా సైన్స్ ప్రాజెక్ట్ నమునాలను, వర్కింగ్ మోడల్స్‌ను తయారు చేసుకుని వచ్చి వాటిని ప్రదర్శించారు. పాఠశాల విద్యార్థులు అందరూ చక్కగా ఆయా ప్రాజెక్ట్ ను తిలకించారు. సైన్స్‌లోని వివిద చిత్రాలను విద్యార్థులు చక్కగా డ్రాయింగ్ వేసి, భారత సైంటిస్టుల గురించి విద్యార్థులు చక్కగా ఉపన్యాసించారు. ఉత్తమ సైన్స్ ప్రదర్శనలకుగాను విద్యార్థులకు, సైన్స్ ఉపాధ్యాయులు శివ శంకర్, ఇందిర, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిచ్చయ్య ఉపాధ్యాయులు అర్చన, రాణి పాల్గొన్నారు.

కాలువను పరిశీలించిన ఇరిగేషన్ అధికారులు

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

కోర్టు ఆదేశాలతో గ్రామ పెద్ద చెరువు కట్టు కాలువను ఇరిగేషన్ అధికారులు రెవెన్యూ, ఫిర్యాదు దారుల సమక్షంలో పరిశీలించారు. మనోహరాబాద్ మండల కేంద్రంలోని ఎల్లమ్మ చెరువు నుంచి రామాయిపల్లి చెరువు వరకు సుమారు 1.8 కిలో మీటర్ల మేర కట్టు కాలువ ఉంది. కాగా అందులో కొందరు రైతులు కబ్జాకు పాల్పడడం, మరి కొందరు తమ భూమి నుంచి కట్టు కాలువ లేదంటూ రైతులు కోర్టుకు వెల్లారు. దాంతో కట్టు కాలువను పరిశీలించాలంటూ ఆదేశాలు జారీ చేసింది. దాంతో మంగళవారం ఇరిగేషన్ శాఖ ఎస్ఈ ఎసయ్య, ఈఈ శ్రీనివాస్, రెవెన్యూ అధికారుల సమక్షంలో డీఈ శ్రీకాంత్‌ల ఆద్వర్యంలో ఫిర్యాదు దారు రైతుల సమక్ష్యంలో కాలువను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ చెరువు తూము నుంచి రామాయిపల్లి చెరువు వరకు ఉన్న 1.8 కిలో మీటర్ల కాలువను పరిశీలించారు. ఇందులో చెరువు నుంచి ఉన్న కట్టు కాలువను పరిశీలించి కాలువ ఉన్నట్టు ఇరిగేషన్ అధికారులు ఫిర్యాదు దారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంజా భిక్షపతి, మహెందర్, ఇరిగేషన్ ఏఈ అనురాధ, రెవెన్యూ ఆర్ఐ సునిల్, సర్వేయర్ బాలక్రిష్ణతో పాటు ఫిర్యాదు దారులు, రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



భోజనశాల నిర్మాణ పనుల పర్యవేక్షణ



నవతెలంగాణ-అక్కన్నపేట : మండలంలోని రామవరం గ్రామంలో జెడ్పీహెచ్ఎస్‌లో భోజనశాల నిర్మాణం పనులను మండల విద్యాధికారి నరసింహ రెడ్డి మంగళవారం పరిశీలించారు. త్వరగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు.ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లింగాల సాయన్న, ఉపాధ్యాయులు చంద్రరెడ్డి , మెరుగు శ్రీనివాస్, ఇంద్ర, వార్డు సభ్యులు కర్ణాకంటి రాజన్న, నాయకులు రాజయ్య, నరసింహులు , చందు పాల్గొన్నారు.

121 గజాల లోపు స్థలం ఉంటే క్రమబద్ధీకరణ

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-చేగుంట

జీవో నెంబర్ 58 ప్రకారం 121 గజాల లోపు స్థలం ఉంటే ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేస్తుందని, మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఫరూఖ్ హుస్సేన్‌లు హాజరయ్యారు. ఉమ్మడి చేగుంట మండలం కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ 26 చెక్కుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి వివాహం చేసుకున్న ప్రతి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ద్వారా రూ, లక్ష 116 రూపాయలను అందజేయడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే రఘునందన్ రావు మాట్లాడుతూ జీవో 59 ప్రకారం ఎక్కువ స్థలం ఉంటే కార్డు వ్యాల్యూ ప్రకారం క్రమబద్ధీకరణ చేస్తారన్నారు. అనంతరం రెడ్డిపల్లి కాలనీవాసులకు జీవో నెంబర్ 58 ద్వారా కుంటుకు లక్ష్మి, పుట్ట ప్రమీల, శ్రీనివాస్‌లకు పట్టా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి, తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, ఆర్ఐ యాదగిరి యాదవ్ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 4
సిద్దిపేట
బుధవారం 01 మార్చి 2023



దానధర్మాలలో అన్నదానం గొప్పది



నవతెలంగాణ-గజ్వేల్

దానధర్మాలలో అన్నదానం గొప్పదని ఫ్రెండ్స్ ఫర్ యు అధ్యక్షులు, ఐ వి ఎఫ్ ఫెడరేషన్ జిల్లా యువజన అధ్యక్షులు నేతి చిన్న సంతోష్ గుప్తా అన్నారు. మంగళవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్త వివాహ వార్షికోత్సవ సందర్భంగా స్థానిక గజ్వేల్ ఇంద్ర పార్క్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ గుప్తా మాట్లాడుతూ ఆకలితో ఉన్న అన్నార్తులకు అన్నదానం చేయడం మహత్తరమైన కార్యక్రమమన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి అమావాస్య రోజున పెండ్లి రోజులు పుట్టినరోజులు సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ ఫర్ యు సభ్యులు ఆరిఫ్, విష్ణు, కొమురవెల్లి ప్రవీణ్, అయిత సత్యం, వెంకట్, సంపత్, బాలేష్, ఉమేష్, సురేష్ వైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి లబ్ధిదారులకు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం పేదింటి ఆడపడుచులకు ఒక వరమన్నారు. అంతకుముందు మర్మముల గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన పరిశీలించారు. కంటి వెలుగు శిబిరానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం,మద్దూరు దూల్మిట్ట బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి రేబర్తి పిఏసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, మద్దూరు దూల్మిట్ట సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

నట్టల నివారణ మందును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-కొండపాక

మూగజీవాలకు ముందస్తు చర్యగా వేస్తున్న నట్టల నివారణ మందులను సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ జూనియర్ ఆఫీసర్ కొండల్ రెడ్డి తెలిపారు. మంగళవారం బొబ్బైపల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ కోల శ్రీనివాస్‌తో కలిసి గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. ఈ సందర్భంగా గొర్రెల కాపరులకు పలు సూచనలు చేశారు.

కష్టపడి చదివి సమాజంలో ఆదర్శంగా నిలవాలి



నవతెలంగాణ-ములుగు

విద్యార్థులు కష్టపడి చదివి సమాజంలో ఆదర్శంగా నిలవాలని జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. జాతీయ వైజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకొని క్షీరసాగర్‌జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. క్షీరసాగర్ పాఠశాల పూర్వ విద్యార్థులు కందాడి శంకర్ రెడ్డి, కర్నాటి మంజులలు చెరో యాభై వేల రూపాయల మొత్తం లక్ష రూపాయలతో వ్యయంతో ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం స్మారక ప్రయోగశాల, నూతన గ్రంథాలయంను జిల్లా విద్యాధికారి ప్రారంభించారు. గత ఎనిమిది సంవత్సరాల కాలం నుంచి అన్న సాగర్ సర్పంచ్ సాధుల మహిపాల్ రెడ్డి అందజేస్తున్నారు. పాఠశాల విద్యార్థులకు సరిపడ మినరల్ వాటర్ అందజేయుచున్నారు. స్థానిక కేటీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొనియాల బాల్ రెడ్డి పాఠశాలను దత్తత తీసుకొని సహకారాన్ని అందజేస్తున్నారు. ఈ సందర్భంగా దాతలు అందరికీ డీఈవో శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశం, సైన్స్ ఉపాధ్యాయులు వంటేరు శ్రీనివాస్ రెడ్డి, జి మాధవి, పి రజనీకుమారి, ఇతర పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

2 నుంచి సీతారామ కల్యాణ మహోత్సవం



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో గల సీతారామ చంద్ర స్వామి దేవాలయ పంచదశ వార్షిక మహోత్సవాలను ఈ నెల 2,3వ తేదిల్లో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు. గురువారం ఉదయం సుప్రభాత సేవ,మూల మూర్తులకు అభిషేకం, అలంకరణ, గణపతి పూజ, పుణ్యాహవచనం, దీక్షాధారణ, మంటపారాధన, అగ్ని ప్రతిష్ఠ, మూలమంత్రం స్థాపితాదేవతాహవనం, బలి ప్రధానం, మహాపూర్ణాహుతి, మధ్యాహ్నం శ్రీ సీతారామ కల్యాణ మహోత్సవం(ఛప్పన్నభోగం), మహానివేదన, మంగళ హారతి తీర్థ ప్రసాద వితరణ, సాయంత్రం హరికథాకవిరాజు గేయవాల్మీకి, రుక్మాభట్ల నర్సింహచే గేయ రామాయణం గావించబడును. అనంతరం ప్రదోషపూజ, మంత్ర పుష్పం, మంగళ హారతి, 3వ తేది శుక్రవారం ఉదయం మహాపట్టభిషేకము, పుష్ప విమాన రథోత్సవము కార్యక్రమాలను నిర్వహిస్తారు.

అన్ని ఏర్పాటు పూర్తి చేశాం



పాములపర్తి గ్రామంలో గురువారం నుండి శుక్రవారం వరకు రెండు రోజులు నిర్వహించే సీతారామ చంద్ర స్వామి దేవాలయ పంచదశ వార్షిక మహోత్సవం, సీతారామ కల్యాణ మహోత్సవము కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశాం. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

– హరిపంతులు, ఆలయ నిర్వాహకులు

సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలి



నవతెలంగాణ-నంగునూరు

స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావంతో ప్రజలంతా కలిసిమెలిసి ఉండాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య సూచించారు. మంగళవారం నంగునూరు మండల పరిధిలోని జేపీ తండా గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బిక్షపతి నాయక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాజగోపాల్ పేట ఎస్సై మహిపాల్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా కులవివక్షత పాటిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. గ్రామాభివృద్ధి కోసం అందరూ కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ లింగం, మాజీ ఎంపీటీసీ ఎడ్ల జ్యోత్స్న నరసింహ్మ రెడ్డి, హాస్టల్ వార్డెన్ గణేష్, వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు, రెవెన్యూ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డప్పు కళాకారుడికి అవార్డు అందజేత



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన కొటోజి ప్రకాష్‌కు డప్పు కళాకారుల అవార్డు దక్కింది. ఈ సందర్భంగా వరంగల్ కన్నతల్లి ఫౌండేషన్ అవార్డుల ప్రధానం గోవాలో నిర్వహించారు. గోవా ఇంటర్నేషనల్ అవార్డు 2023లో సంబంధించి డప్పు కళాకారులకు అందించారు. అందులో భాగంగానే కొటోజి ప్రకాష్‌కు డప్పు కళాకారుల క్రింద గోవా ఇంటర్నేషనల్ అవార్డు 2023ను ఫౌండర్ ప్రెసిడెంట్ రాజన్ బాబు చేతుల మీదుగా అందజేశారు.

కుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



నవతెలంగాణ-చేర్యాల

కుల నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసీల్దార్ ఎస్.కె.ఆరిఫా కోరారు. మండలంలోని కొత్త దొమ్మాట గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని సర్పంచ్ సొంటిరెక్కల బిక్షపతి అధ్యక్షతన నిర్వహించారు. దళితుల హక్కులు, చట్టాలు, అంటరానితనం నిర్మూలన, బాల కార్మికుల చట్టాలు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ పై తహసీల్దార్ అవగాహన కల్పించారు. ఎంపీటీసీ వినోద, పంచాయతీ కార్యదర్శి ఎం.సతీష్, ఎస్సి హాస్టల్ వార్డెన్ రాజయ్య ప్రజలు పాల్గొన్నారు.

4వ రోజు పీఆర్‌సీ సాధనకు నల్ల బ్యాడ్జీలతో నిరసన



నవతెలంగాణ-సిద్దిపేట

సమస్యలు పరిష్కరించాలని, పిఆర్సి అమలు చేయాలని కోరుతూ తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 4వ రోజు సిద్దిపేట విద్యుత్ సర్కిల్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో విద్యుత్ ఉద్యోగులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు వీరభద్రయ్య, గంగాధర్, సంఘం నాయకులు శ్రీనివాస్ రెడ్డి, హుసేన్, పాండరీ, బాలకిషన్, చంద్రారెడ్డి , శ్రీధర్ రెడ్డి, కుతూబ్ ఉద్దిన్, లిమేష్ , రాంమోహన్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

విజ్ఞాన శాస్త్రం మానవ జీవితంతో ముడిపడి ఉంది







నవతెలంగాణ-చేర్యాల

నేటి సాంకేతిక ఆధునిక యుగంలో విజ్ఞాన శాస్త్రం మానవ నిత్య జీవితంతో ముడిపడి ఉందని ప్రధానోపాధ్యాయుడు కెవిఎన్ రెడ్డి అన్నారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం మండలంలోని వేచరేణి గ్రామ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తయారు చేసిన సృజనాత్మక విజ్ఞాన ఎక్స్‌బిట్స్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ఫలాలు సమాజానికి అందాలని,సైన్స్ లేని చోటు లేదన్నారు. సైన్స్ గొప్పతనాన్ని చాటేలా పాటలు, ఉపన్యాసాలు విద్యార్థులు చేయడంతో ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీ చైతన్య శాఖ-3లో జాతీయ సైన్స్ డేను పురస్కరించుకొని సైన్స్ ఎక్స్‌పోను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ భీమేష్ నిజజీవితంలో సైన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రిన్సిపల్ జ్యోతి రెడ్డి విజ్ఞాన శాస్త్రం అజ్ఞానాన్ని తొలగిస్తుందన్నారు. అకాడమీ కోఆర్డినేటర్ లక్ష్మీ నాయుడు మాట్లాడుతూ మన నిజ జీవితంలోనే మన చుట్టూ ఉన్న పరిసరాలలోనే పరిశోధన చేసే వస్తువులు ఉంటాయని పిల్లలకు సూచించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్లు శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం లక్ష్మణరావు, ఆర్ఐ రాజులు సైన్స్ ఎక్స్‌పోను నిర్వహించినందుకు పాఠశాల సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రాజేంద్రప్రసాద్, సివిల్స్ ఇంచార్జ్ హనుమాన్, ప్రైమరీ ఇంచార్జ్ మహాలక్ష్మి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సరిత, ఏవో రాజు, సైన్స్ ఉపాధ్యాయులు తిరుపతి, శ్రావణి, సువర్ణ రాణి, శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, లావణ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

సహస్ర పాఠశాలలో

జాతీయ సైన్స్ దినోత్సవంలో భాగంగా స్థానిక ఆదర్శ నగర్‌లోని సహస్ర హైస్కూల్‌లో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. రిచ్ చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యులు పాఠశాలలో పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, వార్డు కౌన్సిలర్ తిరుమల్ రెడ్డిలు తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ దరిపల్లి చంద్రం, డైరెక్టర్ హారిక, కరస్పాండెంట్ శ్రవణ్, ప్రిన్సిపాల్ సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరు దొడ్డి

విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో దోహదపడుతుందని సరస్వతి గ్లోబల్ స్కూల్ ప్రిన్సిపల్ రమేష్ అన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యను బోధించడంతోపాటు వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు పాఠశాల ప్రతి సంవత్సరం జాతీయ విజ్ఞాన దినోత్సవం పురస్కరించుకొని సైన్స్ ఫెయిర్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పాఠశాలలోని విద్యార్థులు స్వయంగా తయారు చేసిన పరికరాలను ప్రదర్శించారు. భవిష్యత్తులో సైన్స్‌పరంగా సాధించాల్సిన ప్రగతిపై విద్యార్థులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, బాబా, కనక రెడ్డి పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని వల్లంపట్ల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సర్పంచ్ ఆలేటి రజిత యాదగిరి సైన్స్‌ఫేర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో దాగిఉన్న నైపుణ్యం వెలికి తీయడానికి సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థులు చేసుకొచ్చిన ప్రాజెక్టు వర్క్‌ను ఆమె చూసి విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాల భాస్కర్ ఉపాధ్యాయులు భాస్కర్ రాములు శ్రీనివాస్ అంగన్వాడి ఉపాధ్యాయురాలు విద్యా వాలంటీర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



6న ధర్నాకు అనుమతి ఇవ్వండి

- **చేర్యాల సీఐకి అఖిలపక్ష జేఏసీ వినతి**



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నులు తగ్గించాలని కోరుతూ అఖిలపక్షం, జేఏసీ ఆధ్వర్యంలో 6న మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు అనుమతి ఇవ్వాలని సోమవారం రాత్రి చేర్యాల సీఐ పీ.సత్యనారాయణ రెడ్డికి అఖిలపక్షం, జేఏసీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ మాట్లాడుతూ చేర్యాల పట్టణ ప్రజల ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా పన్నులు పెంచాలని, పేద మధ్యతరగతి ప్రజలు ఇంటి పన్నులు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, వారి పరిస్థితిలను దృష్టిలో పెట్టుకొని పాత పద్ధతిలోనే పన్నులు వసూలు చేయాలని డిమాండ్ చేశారు. పన్నులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ 6న మున్సిపల్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాలో పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జేఏసీ కో చైర్మన్ పూర్మ ఆగంరెడ్డి, కాంగ్రెస్ మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి అందె బీరయ్య కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, బీఎస్పీ మండల అధ్యక్షుడు బుట్టి భిక్షపతి, అఖిలపక్ష జేఏసీ నాయకులు సభ్యులు ఈరి భూమయ్య, రాళ్లబండి నాగరాజు, బండారి సిద్ధయ్య, బండకింది అరుణ్ కుమార్, ఆముదాల రంజిత్ రెడ్డి ఉన్నారు.

వన్ టైం సెటిల్మెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- **ఏపీజీవీబీ మేనేజర్ సూరజ్**



నవతెలంగాణ-మర్కుక్

పెండింగ్‌లో ఉన్న రీషెడ్యూల్ చేసిన పంట రుణాలకు 50 శాతం రాయితీతో వన్ టై సెటిల్మెంట్ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం వేసుకోవాలని ఏపీజీవీబీ ప్రజ్ఞాపూర్ శాఖ మేనేజర్ సూరజ్ తెలిపారు. మంగళవారం 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ ఏపీజీవీబీ ప్రజ్ఞాపూర్ పరిధిలోనికి గజ్వేల్ మండలం అక్కారం, కోనాపూర్, జగదేపూర్ మండలం తీగుల్, అలిరాజ్ పేట, మర్కుక్ మండలం గణేష్ పల్లి, అంగడికిష్టాపూర్, చేబర్తి గ్రామాలలో పెండింగ్‌లో ఉన్న 155 మంది పంట రుణాలను వెంటనే చెల్లించాలని రైతులను కోరారు. తమ బ్యాంకు పరిధిలో సుమారు రూ.2 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే, అదనపు వడ్డీ పడదన్నారు. ఈ అవకాశం మార్చి 31 వరకు ఉంటుందన్నారు. కావున రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాల కోసం తమను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మీ సూజాత, తదితరులున్నారు.

రేవంత్ రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయాలి

- **మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి**



నవతెలంగాణ-అక్కన్నపేట

టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్న హాథ్ సే హాథ్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కోరారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో, కార్యకర్తలతో ప్రవీణ్ రెడ్డి "హాథ్ సే హాథ్ జోడో యాత్ర" సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ పూర్తిచేసిన భారత్ జోడోయాత్రకు కొనసాగింపుగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేపట్టిన హాథ్ సే హాథ్ జోడో పాదయాత్ర మార్చి 2న మధ్యాహ్నం 3.30 గంటలకు కట్కూరు స్టేజి నుంచి మొదలై అంతక పేట, జనగాం స్టేజ్, చౌటపల్లి స్టేజ్, తోటపల్లి స్టేజ్ , గాంధీనగర్ , కిషన్ నగర్ మీదుగా హుస్నాబాద్ చేరుకుంటుందన్నారు. హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో సాయంత్రం ఐదు గంటలకు కార్నర్ మీటింగ్ ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త , ప్రజలు ఈ యాత్రను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముకుంట నరసారెడ్డి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు డాక్టర్ వర్మ, అక్కన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగంపల్లి ఐలయ్య, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంక చందు, పీసీసీ సభ్యులు కేడం లింగమూర్తి, స్థానిక సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, వైస్ చైర్మన్ ఐలయ్య, డైరెక్టర్లు ప్రభాకర్, కుమార్, కట్కూరు సింగిల్ విండో వైస్ చైర్మన్ ముకుంద రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పాంద్రాల దాము, పరశురాములు, మునిరాజు, నవీన్, రాకేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవీందర్, చింతల మల్లారెడ్డి, రమేష్, రాంబాబు నాయక్, భాస్కర్ నాయక్, స్వామి రెడ్డి, పోశెట్టి, రవి, బాలరాజు, వివిధ గ్రామాల అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నంగునూరు

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) మండల అధ్యక్షులు దేవులపల్లి రాజమౌళి డిమాండ్ చేశారు. మంగళవారం ఇందిరా పార్కులో జరిగే సభకు గ్రామ పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దేవులపల్లి రాజమౌళి మాట్లాడుతూ జనగామ జిల్లా పాలకుర్తిలో ఫిబ్రవరి 12న ప్రారంభమైన పాదయాత్ర 17 రోజులుగా 300 కిలోమీటర్లు పూర్తి చేసుకుని మంగళవారం ముగింపు సభ హైదరాబాద్‌లో ఇందిరా పార్కు లో జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల కనీస వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వం 2/94 యాక్ట్ రద్దు చేసి పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాలు అమలు చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు డబుల్ బెడ్ రూంలు నిర్మించి ఇవ్వాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాలనర్సవ్వ, దేవవ్వ, పర్శరాములు, నర్సింలు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

పేదోడి సంక్షేమానికి కృషి చేస్తున్న ప్రభుత్వాలు

- **ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్ రావు**



నవతెలంగాణ-మిరుదొడ్డి

పేదోడి సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే రఘునందన్ రావులు అన్నారు. నిరుపేద ప్రజల సంక్షేమానికి కృషి చేసే ప్రభుత్వాలను ఆశీర్వదించాలన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్‌పేట భూంపల్లి, మిరుదొడ్డి, తొగుట, దౌల్తాబాద్ మండల కేంద్రం 166 మంది లబ్దిదారులకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి కృషి చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం పేద కుటుంబాల ఆడపిల్లలకి పెళ్లిళ్లకు కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా ఒక లక్ష 116 రూపాయలు అందించడం హర్షణీయమని ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. గ్రామాల్లోని పేదల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ద్వారా ఐదు లక్షల రూపాయలు వైద్య ఖర్చులకు అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే రఘునందన్ రావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో .జెడ్పీ చైర్‌పర్సన్ రోజా శర్మ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్, ఎంపీపీ సాయిలు, ఆత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, వివిధ మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు పలువురు పాల్గొన్నారు.

పంటలు ఎండుతున్నా పట్టించుకోని మంత్రి

- **డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్**



నవతెలంగాణ-సిద్దిపేట

పంటలు ఎండుతున్నా మంత్రి హరీశ్‌రావు పట్టించుకోవడంలేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజు యాదవ్ ఆరోపించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా అదనపు కలెక్టర్‌కు మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగమేఘాల మీద ప్రాజెక్టులు ప్రారంభించి 5 సవత్సరాలైనా , నీళ్ల మంత్రిగా ఉండి కూడా మంత్రి హరీశ్ రావు సిద్దిపేట నియోజకవర్గంలో చెరువులకు, కుంటలకు నీరు వచ్చే విధంగా కాలువలు తవ్వలేకపోవడమేంటన్నారు. ప్రతి సంవత్సరం వచ్చే ఏడాదికి కాలువలు తవ్విస్తా అని రైతులతో నమ్మబలికి, వేసిన పంటలు ఎండిపోయే పరిస్థితిలో వున్న మంత్రి స్పందించకపోవడం ,రైతులను మోసం చేసినట్లేనన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్ని నిరసన కార్యక్రమాలు చేపట్టినా మంత్రి స్పందిచక, కాలువలు తవ్వే విధంగా చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. మంత్రికి కాంట్రాక్టులమీద వున్నా శ్రద్ధ రైతులమీద లేదన్నారు. అన్ని విషయాలను నియోజకవర్గంలోని రైతులు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో మంత్రి హరీశ్‌రావుకు తగిన గుణపాఠం చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే రైతులకు మేలని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, రైతులు మీసం మహేందర్ యాదవ్, ఉడుత జయంత్, సంధవేణి పర్శరాములు, మహేందర్, మీసం రాజు, ద్యావ రమేష్, ఇరుమల్ల ముత్యం, ఎల్లయ్య, కొమురయ్య, కనకయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

- **సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్**



నవతెలంగాణ-కొమురవెల్లి

రైతుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న భూముల సవరణలు చేపట్టాలని, కొన్నేళ్ల క్రితం కొనుగోలు చేసిన భూములకు సాదా బైనామా ప్రారంభించి వారికి పట్టాలు ఇవ్వాలన్నారు. బడుగు బలహీన వర్గాల కింద గత ప్రభుత్వాల హయాంలో పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములకు పక్కాగా పట్టాలు ఇచ్చి పాసు పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు. ఏళ్ల తరబడి పంటలు పండిస్తూ కబ్జాలో ఉన్న రైతుల భూమికి మోకా పంచనామ నిర్వహించి పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసి రైతంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, సీపీఐ కొమురవేల్లి మండల కార్యదర్శి కుడిక్యాల బాల్ మోహన్, మండల నాయకులు మల్లం అంజయ్య, కొంక ఎల్లయ్య, తాడూరు వెంకట్ రెడ్డి, అతుకూరి కనకయ్య, తిగుల్ల కనకయ్య, పాల్గొన్నారు.

పందిల్ల గ్రామాన్ని సందర్శించిన డీఎల్‌పీఓ



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పందిళ్ల గ్రామాన్ని మంగళవారం డీఎల్‌పీఓ రాజీవ్ కుమార్ సందర్శించారు. గ్రామంలోని సీసీ రోడ్లు, డ్రైనేజీలు, నర్సరీ, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎల్‌పీఓ మాట్లాడుతూ ఇంటి పల్లె బిల్లులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తోడేటి రమేష్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్ పేటలో రెవెన్యూ సదస్సు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం రాజగోపాల్ పేట గ్రామంలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏల రాజేందర్, తహశీల్దార్ దిలీప్ నాయక్, నాయకులు కమాల్ షరీఫ్, జాజాల చందు, పరమాండ్ల మల్లేశం, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాలసదనంలో దుస్తులు, దుప్పట్ల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని బాల సదను అనాధ ఆశ్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర పెరిక కుల సంఘం అధ్యక్షులు లక్కర్సు ప్రభాకర్ వర్మ ఆధ్వర్యంలో 25 మంది అనాధ పిల్లలకు బట్టలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మునుముందు తన వంతుగా అనాధ పిల్లలకు, వృద్ధులకు బట్టలతో పాటు అన్నదాన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరిక సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు అమ్మ రఘునాథ, రాష్ట్ర కార్యదర్శి లక్కర్సు సుధాకర్ వర్మ , పోతరాజు రమేష్ వర్మ, వార్డెన్ రమ, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సన్నపేటను సందర్శించిన మధ్యప్రదేశ్ రాష్ట్ర సర్పంచులు



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని సీఎం దత్తత గ్రామమైన నర్సన్నపేట గ్రామాన్ని మధ్యప్రదేశ్ రాష్ట్రం సర్పంచుల సంఘాల సభ్యులు మంగళవారం సందర్శించారు. గ్రామంలోని ఇంటింటికి మిషన్ భగీరథ నీళ్లను ఎలా సరఫరా చేయటం జరుగుతుందని గ్రామ సర్పంచ్ కానుగంటి మాధవి రాజిరెడ్డిని, గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంటికి 90 కేవీఎల్ ట్యాంకు , 40 కేవీఎల్ ట్యాంకు ద్వారా నీళ్లను ఉదయం, సాయంత్రం వదలడం జరుగుతుందని గ్రామస్తులు వివరించారు. గ్రామంలోని శానిటేషన్, చెత్తను సేకరణ, తడి పొడి చెత్తను వేరుచేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ షెడ్కు చేరవేయడం, తడి చెత్తను ఎరువుగా తయారు చేసి మొక్కలకు వేయడం జరుగుతుందని మహారాష్ట్ర సర్పంచులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ గిరిధర్, డీఈ సుమలత, ఏఈ తిర్మల్ రెడ్డి , నర్సన్నపేట ఉప సర్పంచ్ కృష్ణవేణి, వార్డు సభ్యులు కనకరాజు యాదవ్, యాకమ్మ, రూప, బాలమణి, బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు నీరుగంటి నర్సింలు యాదవ్, గ్రామస్తులు రాంరెడ్డి, ఎల్లారెడ్డి, మహేందర్, నారాయణరెడ్డి, యాదవ రెడ్డి, మైపాల్ రెడ్డి, దేశాయిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-జగదేవ్ పూర్

జగదేవ్పూర్ మండలం లోని తీగుల్ గ్రామానికి చెందిన మండల రజక సంఘం ఉపాధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్ భార్య రాచమల్ల విజయ (42) అనారోగ్యానికి గురై సోమవారం రాత్రి మృతి చెందింది. విషయం తెలుసుకున్న జగదేవ్ పూర్ మండల రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల ఎల్లేష్ పలువురు కార్యవర్గ సభ్యులతో కలిసి మంగళవారం తీగుల్ గ్రామానికి వెళ్లి మృతురాలి భర్త శ్రీనివాస్ను ఓదార్చి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. రజక సంఘం తరపున బాధిత కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. మండల రజక సంఘం గౌరవాధ్యక్షుడు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, జూపల్లి రాజశేఖర్, రాచకొండ యాదగిరి, కోశాధికారి రాచకొండ బాల్ నర్సయ్య, సంయుక్త కార్యదర్శులు అక్కరాజు కనకయ్య, రాచమల్ల సీతయ్య, అలిరాజపేట రజక సంఘం అధ్యక్షుడు రాచమల్ల నర్సింలు, నాయకులు రాచమల్ల పాండు, పరదేశి భిక్షపతి, నాగరాజు తీగుల్ గ్రామ రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ను సన్మానించిన సభ్యులు



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అనసూయమ్మ దంపతుల పెళ్లిరోజు సందర్బంగా మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో స్థానిక వైస్ చైర్మన్ జకీర్, కౌన్సిల్ సభ్యులు ఉప్పల మెట్టయ్య, భాగ్యలక్ష్మి దుర్గ ప్రసాద్, బొగ్గుల చందు, కో ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, విజయలక్ష్మి, నాచారం డైరెక్టర్ సత్యనారాయణ తదితరులు ఘనంగా సన్మానించారు. నిండు నూరేళ్ళ జీవించాలన్నారు. ఈ సందర్బంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ స్నేహితుల దీవెనలు ఉన్నంత స్థాయికి తీసుకపోతాయని చెప్పారు. పెద్దల దీవెనలు భగవంతునితో సమానంగా అన్నారు.

2న సిద్దిపేట సమగ్ర స్వరూపం ఆవిష్కరణ

నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట సమగ్ర స్వరూప గ్రంథావిష్కరణ మార్చి 2న సాయంత్రం ఏడు గంటలకు విపంచి ఆడిటోరియంలో జరుగుతుందని సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య, కోర్ కమిటీ కన్వీనర్ కొండి మల్లారెడ్డి తెలిపారు. తెలంగాణ సారస్వత పరిషత్తు తెలంగాణ 33 జిల్లాల చరిత్ర, సంస్కృతి, సాహిత్యం తదితర అంశాలపై వెలువరిస్తున్న సమగ్ర స్వరూప గ్రంథాల పరంపరలో భాగంగా గ్రంథావిష్కరణ చేపట్టనున్నామన్నారు. మంత్రి హరీశ్ రావు ముఖ్యఅతిథిగా హాజరై గ్రంథాన్ని ఆవిష్కరిస్తారని, సారస్వత పరిషత్తు అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. ఈ సభలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి రమణాచారి, సాహిత్య అకాడమీ పూర్వ అధ్యక్షులు డాక్టర్ నందిని సిధారెడ్డి, ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి దేశపతి శ్రీనివాస్ పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథావిష్కరణతో పాటుగా వ్యాస రచయితలను పరిషత్తు తరపున మంత్రి చేతుల మీదుగా శాలువా, జ్ఞాపికతో సత్కరించనున్నట్లు తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-దౌల్తాబాద్

పూర్వ విద్యార్థుల ఆత్మీయుల సమ్మేళన కార్యక్రమాన్ని మండల పరిధిలోని హైమత్నగర్ గ్రామ శివారులో గల మామిడి తోటలో మంగళవారం నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దౌల్తాబాద్లో 1989- 90 బ్యాచికి చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో 33 సంవత్సరాల తర్వాత కలవడం సంతోషంగా ఉందని అప్పుడు ఉపాధ్యాయులు గుర్తు చేసుకున్నారు. అప్పటి ఉపాధ్యాయులను గుర్తుచేసుకొని పాటలు చెప్పిన గురువులను విద్యార్థులు సన్మానించారు. జ్ఞాపక అందజేసి పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో సీఐటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రాజయ్య బీజేపీ మండల అధ్యక్షుడు జిల్లా శీను శంకర్ అశోక రాజిరెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేని ప్రతిపక్షాలు



నవతెలంగాణ-మద్దూరు

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వడం లేదని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. మండలంలోని సలాక్పూర్ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రహరీకి ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం సర్పంచ్ వంగ భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత అభివృద్ధిని చూసి కాంగ్రెస్ బీజేపీ నాయకులు ఓర్వడం లేదన్నారు. గత పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని పట్టించుకోలేదని, సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన నుండి రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నాడని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరడంతో వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం మద్దూరు దూళ్మిట్ట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరి, రేబర్తి పిఎసిఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, దూళ్మిట్ట సర్పంచుల ఫోరం మండల అధ్యక్షురాలు చొప్పరి వరలక్ష్మి సాగర్, సర్పంచులు సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్, దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి , ఉట్ల రవీందర్ రెడ్డి , బొల్లు కృష్ణవేణి చంద్రమౌళి, నాంపల్లి సవిత చంద్రశేఖర్, ఎంపీటీసీ గుజ్జుల సమ్మయ్య , ఉప సర్పంచ్ శ్రీధర్ గౌడ్, బిఆర్ఎస్ మండల నాయకులు తాళ్లపల్లి బిక్షపతి గౌడ్, మద్దూరు దూళ్మిట్ట టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శులు గూళ్ల ఆనందం, బర్మా రాజ మల్లయ్య , కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్లు చెట్కూరి తిరుపతి, కాసర్ల కనకరాజు, మాజీ ఎంపీటీసీ సుర్ణ ఐలయ్య, వార్డు సభ్యులు గడిపే అనిల్ తదితరులు పాల్గొన్నారు

టీఎస్యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్రెడ్డిని గెలిపిద్దాం



నవతెలంగాణ- గజ్వేల్

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఎస్యూటీఎఫ్ బలపరిచిన అభ్యర్థి పాపన్నగారి మానిక్ రెడ్డిని గెలిపించి ఉపాధ్యాయుల పక్షాన ప్రశ్నించే గొంతుకను మండలికి పంపించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర కోశాధికారి టి.లక్ష్మా రెడ్డి ఉపాధ్యాయులను కోరారు. టీఎస్యూటీఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం గజ్వేల్ మండలంలోని వివిధ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా రాష్ట్ర కోశాధికారి టి. లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో గత 8 సంవత్సరాలుగా పేరుకుపోయిన సమస్యలు పరిష్కారం కాకపోవడంతో విద్యారంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురవుతుందని ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో చొరవ చూపకపోవడంతో పరిస్థితి దిన దినం దిగజారి పోతుందన్నారు. ఉపాధ్యాయులకు రావలసిన ఇంకా మూడు డి ఎ లు వెంటనే మంజూరు చేయాలని, వేతనాలు నెల ఒకటో తేదీన విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, నియామకాలు లేక విద్యార్థులు నష్టపోతున్నారని అన్నారు. బదిలీలు పదోన్నతుల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వి.సత్యనారాయణ, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు షేక్ వలి అహ్మద్, జిల్లా జిల్లా కార్యదర్శి జి. వెంకట్ కిరణ్, టి. శ్రీనివాస్ రెడ్డి, టి. కనకయ్య గజ్వేల్ మండల ప్రధాన కార్యదర్శి సక్రియా పాల్గొన్నారు.

పేదలకు కల్యాణలక్ష్మి వరంలాంటిది



నవతెలంగాణ-ములుగు

పేదల శ్రేయస్సు కోసమే సంక్షేమ పథకాలు, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ అని, పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి పథకం ఒక వరమని వంటిమామిడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహమ్మద్ జాంగిర్, వైస్ ఎంపీపీ దేవేందర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కుక్కల నరేష్ గౌడ్, రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్ పాషా అన్నారు. ములుగు మండలం తునికిబొల్లారం గ్రామంలోని రైతు వేదిక కార్యాలయంలోని మమత, అశ్విని, జ్ఞానేశ్వరి, శ్రావణి, భవాని, రూబీనా, గంగమని, శిల్ప, పావని, చాకలి శిల్ప, 10 మంది లబ్దిదారులకు మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు అర్జున్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, సదుల్లా శంకర్, బాపురెడ్డి, స్వరూప రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జమీల్ పాషా, నరసింహారెడ్డి, వెంకటేష్ గౌడ్, అశోక్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం



నవతెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి సహా నిధి పేదలకు వరమని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జాకీర్ అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డ్ కి చెందిన దివంగత నందాస్ గంగమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.48 వేల చెక్కును నందాస్ ఇందిరా ప్రభుకు అందజేశారు. కార్యక్రమంలో 15 వార్డ్ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, 16వ వార్డ్ కౌన్సిలర్ తలకొక్కుల. భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుర్ర.సాయిరెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ టౌన్ బి ఆర్ ఎస్ ఉపాధ్యక్షుడు కదుల.ఎల్లేశం, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల .వెంకటేశం, మాజీ ఉపసర్పంచ్ గుజ్జ. వెంకటేశం, 15వ వార్డ్ జనరల్ సెక్రెటరీ కొనమైన. రమేష్, గుజ్జేటి రాజు బింగి సత్యనారాయణ ఆర్ఎంపీ డాక్టర్లు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-కొండపాక

మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో గ్రామీణ ఉపాధి పథకం ద్వారా మంజూరైన రూ.15 లక్షలతో సీసీరోడ్డు పనులను వైస్ ఎంపీపీ దేవి రవీందర్ స్థానిక సర్పంచ్ అమ్ముల రమేష్ గారితో కలిసి ఎంపీపీ ర్యాగల సుగుణ దుర్గయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్రావు సహకారంతో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అన్నారు కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు నూనె కుమార్, డైరెక్టర్ బూరుగుల సురేందర్రావు, తిరుపతిరెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి నర్సింలు, దేశి రెడ్డి, రా వు చ ం ద్రా రె డ్డి , రైతుబంధు సమితి గ్రామ కో ఆర్డినేటర్ ముత్యం, వార్డు సభ్యులు కోడెల గిరి



పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం గుంతపల్లి సీపీఎస్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు విద్యాబోధన కావించారు.ప్రతిభను కనబర్చిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందజేశారు. డీఈఓగా వినయ్, ఎంఈఓగా అభిలాష్, హెచ్ఎంగా సంతోష్, ఉపాధ్యాయులుగా సాయిరాం, జాన్, గీతిక, నాగశ్రీ, తేజశ్రీ, వైష్ణవి, హర్షిక, మనీష, అర్చనలు వ్యవహరించారు. పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు విశ్వేశ్వర్, జమునారాణి, శకుంతల, సురేశ్,, గాయత్రిలు పాల్గొన్నారు.

నార్లాపూర్ లో ఉపాధి హామీ పనులు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో మంగళవారం సర్పంచ్ అమరసేనారెడ్డి జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 100 రోజుల కూలీ పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమరసేనారెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ రవి వార్డు మెంబర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలో స్థానిక సర్పంచి ఆముద భాగ్యలక్ష్మి ఆంజనేయులు అధ్యక్షతన బాలల పరిరక్షణ కోసం బాలల పరిరక్షణ కమిటీని మంగళవారం ఏర్పాటు చేశారు. ఐసిడిఎస్ రామాయంపేట్ ప్రాజెక్టు వెల్దుర్తి సెక్టార్ ఎం సీపీసీ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి తెలిపారు ఈ కమిటీలో ఎంపీపీ చైర్మన్ ఎంపీడీవో వెంకటలక్ష్మి సెక్రటరీగా సిడిపిఓ స్వరూప రాథోడ్ కన్వీనర్ ఎంఈఓ యాదగిరి నెంబర్ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, ఎంపీటీసీ మోహన్ రెడ్డి ఎన్జీవో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిల్డ్రన్ ఆఫ్ విసిపిసి కమిటీ మండల సమైక్య అధ్యక్షురాలు యూత్ అసోసియేషన్ మెంబర్లు ఇందులో సభ్యులుగా ఉంటారని తెలిపారు. వీరి ఆధ్వర్యంలో బాల బాలికల పరిరక్షణ కోసం పాటుపడాలని సూచించారు బాల్య వివాహాలు హోటల్ కిరాణం దుకాణాల్లో మగ్గుతున్న బాల బాలికలను బడిలో చేర్పించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాలికల అక్రమ రవాణా అరికట్టే విధంగా చూసుకుందామని కరపత్రం విడుదల చేసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు

కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మదన్ రెడ్డి

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటి పరీక్షలు చేయించుకునేందుకు వచ్చిన ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు, మందులు పంపిణీ చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు .ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ .మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్ గుప్తా ,నాగులపల్లి సర్పంచ్ సేనాధిపతి తదితరులు ఉన్నారు.



ప్రీతి చావుకు కారణమైన వారిని ఉరి తీయాలి







నవతెలంగాణ-నిజాంపేట

గిరిజన బిడ్డ మెడికో ప్రీతి మృతికి నిరసనగా మండలంలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల విద్యా సంస్థల విద్యార్థులతో కలసి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో మంగళవారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమావత్ వినోద్ ఆధ్వర్యంలో 5 నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకతీయ మెడికల్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ చదువుతున్న ప్రీతిని అదే కాలేజీకి చెందిన సైఫ్ అనే సెకండ్ ఇయర్ విద్యార్థి ఆమెను శారీరకంగా, మానసికంగా వేదించడంతో ఆమె మానసికంగా మనస్థాపనికి గురై ఆత్మహత్య కు పాల్పడిందన్నారు. గతంలో ప్రియాంక రెడ్డి విషయంలో ఏ విధంగా అయితే నిందుతున్ని ఎంకౌంటర్ చేశారో అదేవిధంగా ప్రీతి మృతికి కారణమైన నిందుతున్ని కూడా ఎంకౌంటర్ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, సులేమన్, కరుణాకర్ రెడ్డి, వెంకట్, దుర్గాప్రసాద్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- దౌల్తాబాద్ : డాక్టర్ ప్రీతి చావుకు కారణమైన వారిని తక్షణమే ఉరితీయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు బొల్లం రాజేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాజిక విద్యార్థులపై మానసికంగా ఒత్తిడి చేసి మరణానికి కారణమవుతున్నా ప్రభుత్వాలకు ప్రజలు తగిన రీతిలో గుణపాఠం చెప్తారన్నారు. ర్యాగింగ్ను తట్టుకోలేక విద్యార్థి ప్రీతి చనిపోవడం ముమ్మాటికీ ప్రభుత్వం హత్య అని మండిపడ్డారు. కార్యక్రమంలో నల్క నరసింహులు,ప్రధాన కార్యదర్శి శ్రీరాముల సుధాకర్, కార్యదర్శి ఉడుత స్వామి అలాగే రాయపోల్ మండల అధ్యక్షులు స్వామి లు పాల్గొన్నారు .

నవ తెలంగాణ-సిద్దిపేట : వరంగల్ మెడికల్ కాలేజీ విద్యార్థిని ప్రీతి, రక్షిత ఘటనపై సిట్టింగ్ జడ్జ్ తో సమగ్ర విచారణ జరిపించాలని పీడీఎస్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రీతి మరణానికి కారణమైన సైఫ్ని చట్టరీత్యా శిక్షించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములో వరుసగా ర్యాగింగ్ కి బలై మెడికల్ విద్యార్థిని ప్రీతీ, ఇంజనీరింగ్ విద్యార్థిని రక్షిత చనిపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే ఘటన పై హైకోర్టు సిట్టింగ్ జడ్జ్ తో సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. వారి మరణాలకు కారణమైన నిందితులను చట్టరీత్య శిక్షించాలని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రీతి, రక్షిత కుటుంబాలకు 3కోట్ల ఎక్స్ గ్రేసియా తో పాటు, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ నిర్మూలనకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి విద్యానాథ్, గర్ల్స్ కన్వీనర్ వైష్ణవి, రేవతి, జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్, సహాయ కార్యదర్శి ప్రదీప్, పట్టణ అధ్యక్షుడు ప్రణయ్ కుమార్, నాయకులు వెంకటేష్, గణేష్, అగస్టిన్, జనార్ధన్, శివ, భగవాన్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ విజ్ఞానమే దేశ అభివృద్ధికి పునాది













నవ తెలంగాణ-రాయపోల్

శాస్త్ర విజ్ఞానమే దేశ అభివృద్ధికి పునాది అని వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రయ్య, బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నజియా తబస్సుమ్ అన్నారు. మంగళవారం సర్ సీవీ రామన్ జయంతి సందర్భంగా పాఠశాలలో సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ప్రతి భారతీయుడు శాస్త్ర విజ్ఞానాన్ని వ్యాప్తికి కృషి చేయాలన్నారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిఆర్పిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు : విద్యార్థుల మేధాశక్తి అపూర్వమైనదని జిల్లా విద్యాధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ సైన్సు దినోత్సవం సందర్భంగా నంగునూరు ఉన్నత పాఠశాలలో సైన్స్ఫెయిర్లో విద్యార్థులు ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో తయారు చేసిన సైన్సు నమూనాలను పరిశీలించి వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకతతో తయారు చేసిన పరికరాలను చూస్తే వీరంతా భావి భారత శాస్త్రజ్ఞులుగా తయారవుతారని ఆశా బావ వ్యక్తం చేశారు. అనంతరం ఉత్తమ నమూనాలను ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆయనవెంట సిద్దిపేట డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పన్యాల అయోధ్య రెడ్డి, మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి పాల్గొన్నారు.పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రవీంద్రారెడ్డి, ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.అదే విధంగా నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవ సందర్భంగా ఉపన్యాస పోటీ, చిత్రకళ ప్రదర్శనను నిర్వహించారు.

నవతెలంగాణ-మర్కుక్ : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రంగోలి,ఉపన్యాస, క్విజ్ పోటీలను మంగళవారం నిర్వహించారు. దాత వంగ మధుసూదన్ రెడ్డి స్మార్ట్ టివి బహుకరించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాద్యాయులు కృష్ణ మూర్తి, ఉపాధ్యాయులు పద్మారెడ్డి, విద్యాదర్ రెడ్డి, లావణ్య వందన, నరహరి ప్రసాద్, శ్రీనివాస్ రావు, రమణరావు,రమకాంత్ రావు, సిద్దయ్య, వెంకటేశ్వరు, రజిని తదితరులున్నారు.

నవతెలంగాణ-తొగుట : విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని ఎంపిడివో శ్రీధర్ అన్నారు. మంగళవారం మండలం లోని ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రామచంద్ర రెడ్డి అధ్యక్షతన సైన్స్ దినోత్సవ ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీడీవో శ్రీధర్ మాట్లాడుతూ సైన్స్ పట్ల అవగాహన పెంచు కొని నూతన ఆవిష్కరణలు కనుకోవాలని విద్యా ర్థులకు సూచించారు. ఉపాధ్యాయులు భూమయ్య, జనార్దన్ రెడ్డి,గౌరీ శంకర్ రెడ్డి,రవికిరణ్,విజయ భాస్కర్,సుధాకర్, మనోహరా దేవి,సరితతదితరు లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చిన్న శంకరంపేట : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్న శంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ నోడల్ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచన చేస్తూ.. నూతన ఆవిష్కరణలు చేపడుతూ.. సైన్స్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేందర్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-రామయంపేట : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక వివేకానంద విద్యాలయంలో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు సుమారుగా 200 కు పైగా సైన్స్ ప్రాజెక్టులను తయారుచేసి ప్రదర్శన నిర్వహించారు. సైన్స్ ప్రదర్శనశాలను స్థానిక ఎస్సై రంజిత్ కుమార్ ప్రారంభించి విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాజెక్టులను ఎంతో అద్భుతంగా తయారు చేశారని కితాబిచ్చారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలతో విద్యార్థుల్లో శాస్త్రీయ కోణం మెరుగుపడుతుందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామ్ కుమార్, రవీందర్, సైన్స్ ఉపాధ్యాయులు రాంప్రసాద్, సతీష్, అరుణ దేవి, హర్ష ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీని బలోపేతం చేస్తాం

టీడీపీ మెదక్ పార్లమెంటరీ అధ్యక్షులు ఇల్లందు రమేష్

నవతెలంగాణ-నర్సాపూర్ : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి తెలుగుదేశం అనే కార్యక్రమంలో ప్రజలను చైతన్యం చేసి టీడీపీని బలోపేతం చేస్తామని టీడీపీ మెదక్ పార్లమెంటరీ అధ్యక్షులు ఇల్లందు రమేష్ పేర్కొన్నారు. మంగళవారం నర్సాపూర్లో విలేకరులతో మాట్లాడారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి పనులే ఇప్పటికి కనిపిస్తున్నాయన్నారు. అప్పటి తెలుగుదేశం పార్టీ హయాంలో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉండగా మండలాల ఏర్పాటు, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు వంటి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని తెలిపారు. అంతేగాక చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ఉన్న సమయంలో హైదరాబాద్ నగరాన్ని హైటెక్ సిటీగా మార్చారని తెలిపారు. ప్రస్తుతం టీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేయడం లేదన్నారు. గతంలో రాష్ట్రంలో అప్పు 50 లక్షలు ఉండగా ప్రస్తుతం ఐదు వేల కోట్ల లక్షల అప్పు ఉందన్నారు. దీంతో కెసిఆర్ తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చాడన్నారు. సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ వారి కోసమే చేపట్టారన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే గతంలో చేసిన అభివృద్ధి కంటే రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతామని, టీడీపీని ఆశీర్వదించాలని ఆయన కోరారు.

పటేల్‌గూడలో రెండో విడత కంటి వెలుగు ప్రారంభం

నవతెలంగాణ-అమీన్‌పూర్



రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పటేల్ గూడ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని పటేల్ గూడ సర్పంచ్ ఈర్ల నితిషా, ఎంపీడీవో మల్లేశ్వర్ ప్రారంభిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఈ యొక్క కంటి వెలుగును ప్రజలు ఉపయోగించుకోవాలని కావున పటేల్ గూడ పరిధిలోని వివిధ కాలనీలో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జానకి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సెక్రెటరీ ఉమామహేశ్వర్, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ



సంగారెడ్డి

బుధవారం 01 మార్చి 2023

ప్రజా అవసరాల కనుగునంగా అభివృద్ధి

నవతెలంగాణ-పటాన్‌చెరు



జిహెచ్ఎంసి పరిధిలోని కాలనీలలో సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని పటాన్‌చెరు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు డివిజన్ పరిధి లోని గోకుల్ నగర్, శాంతినగర్ కాలనీల్లో పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణ పనులకు కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్‌తో కలిసి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఎప్పటి కప్పుడు ప్రజా అవసరాలను గుర్తించి వాటి కను గునంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓటమి విజయానికి నాంది

నవతెలంగాణ-జహీరాబాద్

'ఓటమే విజయానికి నాంది' అని ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డి స్టేడియంలో సన్రోహి హాస్పిటల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో శాలిమార్ ఫుట్బాల్ క్లబ్ బీదర్ మరియు యుంగ్ స్టర్ ఫుట్బాల్ క్లబ్ జహీరాబాద్ మధ్యలో మంగళవారం ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో విన్నర్‌గా యుంగ్ స్టర్ ఫుట్బాల్ క్లబ్ నిలిచారు. కాగా విజేతలకు నగదు మరియు ట్రోఫీని ఎస్సై అందించారు. జహీరాబాద్ పట్టణం క్రీడలకు పెట్టిన పేరు ఇక్కడ అన్ని రకాల క్రీడలను నిర్వహిం చడం వాటిని ఆడి ఆస్వాదించడం ఇక్కడ యువతలో ఉన్న ప్రాధాన్యత అని అన్నారు. క్రీడల నిర్వహణకు తాము ఎల్లవేళలా అండగా ఉంట ానని.. క్రీడాకారులు ఎవరైనా ఎవరికైనా ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా సం ప్రదించాలని విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్ శాసనసభ్యులు తనయుడు మిథున్ రాజ్ మాట్లాడుతూ.. సన్‌రోహి వైద్యశాల నిర్వాహకులు టోర్నమెంట్ను ఏర్పాటు చేయడం ఎంతో హర్షించేదగ్గ విషయమన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఇజ్రాయేల్ బాబీ,డాక్టర్. జోసెఫ్ స్టాలిన్, నసీర్, జియా గౌరీ, ముదాస్సిర్, ఆసిఫ్ పాల్గొన్నారు.

మీరాన్పేట్‌లో సీసీరోడ్డు పనులు ప్రారంభం



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని మీరాన్పేట్ గ్రామంలో ఎంఎస్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షలతో నిర్మించబోయే సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మా ణానికి ఒకటో వార్డు మెంబర్, టీఆర్ఎస్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎన్ యాకోబు మంగళవారం భూమి పూజ చేసి పనులు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోనూ మౌళిక వసతులు కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నదన్నారు. సీసీరోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల కోసం నిధులు మంజూరు చేస్తున్నదన్నారు. ఈ కార్య్ర కమంలో మాజీ వార్డు మెంబర్ ముప్పిడి సాయిలు, టీఆర్ఎస్ మాజీ గ్రామా ధ్యక్షులు కుమ్మరి విట్టల్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు కూలి బీమయ్య, పార్టీ సీనియర్ నాయకులు అన్నారావు పంతులు, వార్డు మెంబర్లు ఒక్క లచ్చమ్మ భూమయ్య, కురుమ అంజయ్య, ఎస్పాల్, కుమ్మరి లక్ష్మయ్య, డాక్టర్ ప్రవీణ్, ఎండి ఇస్మాయిల్, ముప్పిడి గంగారం, అప్సర్, కొద్దూస్ మియా, బొక్కపరమేశ్వర్ పాల్గొన్నారు.

18 వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

నవతెలంగాణ-జోగిపేట



అందోలు, జోగిపేట మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నా మని ఆ వార్డు కౌన్సిలర్ ఎస్.సురేంద ర్‌గౌడ్ అన్నారు. మంగళవారం కాలనీలో రూ.5 లక్షలతో నిర్మించన ున్న సీసీరోడ్డు పను లను మున్సిపల్ చైర్మెన్ మల్లయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ.. వార్డులో ఇప్పటివరకు మురికి కాలువ లు, సీసీరోడ్డు పనులను చేపట్టడం జరిగిందన్నారు. కాలనీలోని వీధి దీపాలను ఏర్పాటు చేయించావ న్నారు. తాగునీటి సమస్యను కూడా పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు అక్క డక్కడ బోర్లు వేయించి, ప్రజల అవసరాలను తీరుస్తుం ్నామన్నారు. వార్డులో ప్రజ ల దాహార్తిని తీర్చేందుకు ఇంటింటికి మిషన్ భగీరథ నల్లా కనెక్షన్‌లను ఇవ్వడం జరిగిందన్నారు. వార్డులో ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. మైనార్టీ అధ్య క్షుడు ఖాజాపాష, మాజీ కోఆప్షన్ అర్షత్, నాయకులు ఫారుక్, బాబా, హాజీగర్, సంగాగౌడ్, సుదర్శన్‌గౌడ్, రఫీక్, ఖలీల్, జావీద్‌లతో పాటు తదితరులు ఉన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..



నవతెలంగాణ-ఝరాసంగం

మండలంలోని ఎల్గోయి ఎంపీపీ ఎస్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించి ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా విద్యాశాఖాధికారిగా దీక్షితు,మండల విద్యాధికారిగా అమృత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా వినయ్. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా అవాంతీక,ఉపాధ్యాయులుగా శైలజ, నందకిషోర్, వసంత, బిందు, హిందు,అంకిత, మల్లేశం, వర్ష హర్షని,తులజమ్మ ,అనుశా,జాష వంతు ,రాహులా?న్,వరుణ్ కృష్ణ, ఆవేశకుమార్ ,మోహన్, పవన్ కల్యాణ్, అటెండర్ గా అశ్విను, అసిఫ్, అయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థులుగా మండల విద్యాధికారి శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నాను సింగ్, విద్యా కమిటీ చైర్మన్ మల్లేశం, హాజరైయ్యారు. అనంతరం ప్రతిభ కనప రచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, శ్యామ్, రవికుమార్,అపర్ణ, తుకారం, పాండు, హన్మంతు పాల్గొన్నారు.

నట్టల మందులు పంపిణీ జెడ్పీటీసీ, ఆత్మ చైర్మెన్

నవతెలంగాణ-కల్హేర్



మండలంలోని కృష్ణాపూర్ గ్రామంలో గొర్రె, మేకలకు నట్టలు నత్తల మందులను కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, నారాయణఖేడ్ నియో జకవర్గ ఆత్మ చైర్మన్ రామ్ సింగ్ కృష్ణాపూర్ సర్పంచ్ కిష్టారెడ్డితో కలిసి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ గొల్ల, కురుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. వేసవికాలం కావడంతో గొర్రె మేకలు వడదెబ్బకు గురికాకుండా.. గొర్రె, మేకలు తినే మేత నుండి క్రిముల ద్వారా అనారోగ్యానికి గురి కాకుండా నట్టల మందులను ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్నదన్నారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల పశువైద్యాధికారి గీత. జడ్పీ కోఆప్షన్ సభ్యులు అలీ, స్థానిక గ్రామ సర్పంచ్ కిష్టారెడ్డి గ్రామస్తులు గొర్రె మేకల పెంపకదారులు పాల్గొన్నారు.



ప్రీతి మృతికి సంతాపంగా క్యాండిల్స్ ర్యాలీ

నవతెలంగాణ-జోగిపేట

వైద్య విద్యార్థిని ప్రీతి మృతికి శాంతి చేకూరాలని జోగిపేటలో బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నాయకులు పట్టణంలో సోమవారం రాత్రి క్యాండిల్స్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రీతి మృతికి కారకుడైన సైఫ్ ను కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ప్రీతి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సంఘం మం డల అధ్యక్షులు, జోగిపేట 20వ వార్డు కౌన్సిలర్ చందర్ నాయక్, సభ్యులు బి. శంకర్, ఎం.శంకర్, గంగారం, దేవి సింగ్, నందు, జెడి, తదితరులు పాల్గొన్నారు.

కుల వృత్తుల పరిరక్షణకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం



నవతెలంగాణ-పటాన్‌చెరు

ప్రస్తుత పోటీ ప్రపంచంలో తీవ్ర ఒడిదుడుకులకు గురవుతున్న కులవృత్తుల పరిరక్షణకు టీఆర్ఎస్ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని పటాం చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. టైలర్స్ డే పురస్కరించుకొని పటాన్‌చెరు మండల పరిధిలో ఇంద్రేశం గ్రామంలో నీరు సింగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంత రం ముఖ్య మంత్రి కేసీఆర్ కులవృత్తుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు అం దిస్తున్నారన్నారు. నియోజకవర్గంలోని కుల వృత్తుల పరిం క్షణకు ఎల్లప్పుడు అండగా ఉంటున్నట్టు చెప్పారు. పటాన్‌చెరు ఏఎంసీ చైర్మన్ విజయ్ కమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొ ంటర్ శంకర్ యాదవ్, నాయకులు శ్రీధర్‌చారి, నరసింహ చారి, చంద్రకుమార్, మేరు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోండి

నవతెలంగాణ-పటాన్‌చెరు



విద్యార్థులంతా ప్రశ్నించే తత్వాన్ని అలవరచుకోవాలని, ఆ లక్షణం ఉన్న వారే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని రుద్రారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.రమాదేవి అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'జాతీయ సైన్స్ దినోత్సవం'లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ.. విజ్ఞాన శాస్త్రం ఆవిష్కరణలకు బాటలు వేసిందని, శాస్త్రీయ ఫలాలు సామాన్య మానవుల శ్రేయస్సుకు ఉపయోగపడాలని ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు. రాబోయే రోజులలో ఆహారం, శక్తి కొరతను మాన వాళి ఎదుర్కోబోతోందని, వాటికి ప్రత్యామ్నాయాలను కనుగొనాలని భావి శాస్త్రవేత్తలకు ఆమె సూచించారు. అంతకుముందు స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె.నగేష అధ్యక్షోపన్యాసం చేయగా, రసాయన శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సీవీ నాగేంద్ర కుమార్ వందన సమర్పణ చేశారు. గీతం బిజినెస్ స్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్ కరుణాకర్.బి తదితరులు శాస్త్రీయంగా మానవాళికి ఇతోధిక సేవలందించిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకోవడంతో పాటు తమ పాఠశాల రోజులను గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా తృణ ధాన్యాలపై రూపొందించిన వార్షిక ఈ-పత్రికను ఆవిష్కరించారు. అనంతరం రుద్రారం ఉన్నత పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహించిన శాస్త్రీయ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.పలు మోడళ్ళు ఎలా పనిచేస్తున్నాయో, వాటి వెనుక ఉన్న సైన్స్ ఏమిటి అనే అంశాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు.

పకడ్బందీ చర్యలతో ర్యాగింగ్‌ను అరికట్టాలి



- ప్రీతి, రక్షిత మరణాలపై విచారణ జరిపించి.. నిందితులను శిక్షించాలి
- జోగిపేటలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-జోగిపేట

విద్యార్థినులపై జరిగే ర్యాగింగ్‌లను రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుని వెంటనే అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ ప్రీతి కుటుంబానికి న్యాయం చేసి, జమున కళాశాలలో ర్యాగింగ్‌తో మరణించిన రక్షిత మరణం పై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రోజురోజుకు విద్యార్థినిల పైన దాడులు, ర్యాగింగ్లు పెరిగిపోతు న్నాయన్నారు. సీనియర్స్ ర్యాగింగ్ చేయడంతో ప్రిన్సిపాల్‌కు కంప్లైంట్ చేసినా పట్టించుకోకపోవడంతోనే మనస్తాపానికి గురై ప్రీతీ ఆత్మహత్య చేసుకున్నదన్నారు. కళాశాల యజమాన్యం, హెచ్ఓ డిలను మరియు ర్యాగింగ్ చేసిన సీనియర్స్‌ను సస్పెండ్ చేస్తే తప్ప ఇలాంటి ఘటనలు జరగకుండా ఉంటాయ న్నారు. ఈ ఘటన మరువక ముందే 'నర్సంపేటలోని జమున కళాశాలలో రక్షిత్ అనే అమ్మాయి పై ర్యాగింగ్ వేధి ంపులు తట్టుకోలేక బంధువుల ఇంటికి వెళ్ళి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నదన్నారు. రోజురోజుకు కళాశాలలో, విశ్వవిద్యాలయంలో చదువుతున్న అమ్మాయిలు పైన దాడ ులు పెరిగిపోతున్నా గాని కళాశాల యజమాన్యాలు స్పందిం చకపోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా పోలీసు అధికా రులు.. అమ్మాయిల కళాశాలలో, హాస్టల్లో అవగాహనా సదస్సులు పెట్టి, ర్యాగింగ్ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రేణు కువ ార్, నాయక ులు జ్ఞానేశ్వర్, శ్రీకాంత్, యాకోబ్ తదితరులు పాల్గొన్నారు.

పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం



పెంచిన ఇంటి పన్నులను వెంటనే తగ్గించాలని కోరుతూ బొల్లారం మున్సిపల్ కేంద్ర ప్రజలు మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. బొల్లారంలో ఎక్కువగా పేదలు, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు ఇండ్లు నిర్మించు కుని ఉంటున్నారని.. అయితే ఒకేసారి పదింతలు ఇంటి పన్నులను పెంచడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నామని వాపోయారు. కాగా అధికారులు మాత్రం బొల్లారంలో భూముల ధరలు పెరిగాయని అందువల్ల ఇంటి పన్ను లు పెరిగినట్టు చెబుతున్నారని ఇది ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించారు. బొల్లారం సమీప గ్రామాల్లో ఎకరా సుమారు ఇరవై నుంచి ముప్పై కోట్ల రూపాయల మేర విల ువ ఉందని బొల్లారంలోని భూముల ధర ఎకరం కేవలం ఐదు లేదా ఆరు కోట్ల రూపాయల మాత్రమే ఉన్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంటి కిరాయిలు కూడా పక్కన ఉన్న ప్రాంతాల్లో సుమారు పది వేల రూపాయలు ఉండగా బొల్లారంలో కేవలం రెండు, మూడు వేల రూపాయలు మాత్రమే ఉన్నదన్నారు. అలాంటప్పుడు ఇంటి పన్నులు మితి మీరి పెంచడం అన్యాయమని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

మగ్గం వర్క్ శిక్షణను సందర్శించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన కల్హేర్‌లోని మహిళా సమైక్య స్త్రీ శక్తి భవనంలో సర్ప్ నాబార్డ్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న మహిళలకు మగ్గం వర్క్, కుట్టు మిషన్ శిక్షణను జెడ్పీటీసీ నర్సింహారెడ్డి మంగళవారం సందర్శించారు. అనంతరం మగ్గం వర్క్ చేసిన అల్లికలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. మహిళలు ఇంటికే పరిమితం కాకుండా స్వయం ఉపాధి కొరకు సెర్ప్, నాబార్డ్ వారి ఆధ్వ ర్యంలో మహిళలకు ఉచితంగా శిక్షణను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మహిళలు ఇట్టి అవకాశాన్ని సద్విని యోపరుచుకొని స్వయంగా వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడి స్వయం ఉపాధితో ఎదగాలని కోరారు. అనంతరం మండల ంలో మహిళా సంఘాలు ఎక్కువ ఉన్నందున మరో బ్యాచ్‌ని ఏర్పాటు చేసి మెరుగైన శిక్షణ అందించాలని ప్రారంభి ంచాలని ప్రాజెక్ట్ మేనేజర్ గోపీనాథ్ రెడ్డిని కోరారు.ఈ అవకాశాన్ని మండల కేంద్రంలోని అన్ని గ్రామాల మహిళలు సద్వినియోగపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ ఘనీ, ఏపిఎం సాయిలు, ట్రైనర్ శ్వేత లు పాల్గొన్నారు.

సెయింట్ ఆన్స్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి



స్థానిక సెయింట్ ఆన్స్ పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కె. ఆంథోనీ రెడ్డి సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలతో అలంకరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆధునిక సమాజంలో సైన్స్ ప్రాధాన్యత, దయ నం దన జీవితంలో సైన్స్ పాత్రను భౌతిక శాస్త్రానికి కాంతి పుంజమైన రామన్ ఎఫెక్ట్ గురించి ఉపాధ్యాయులు విదా ్యర్థులు సంభాషించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాం డెంట్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆధునిక భారత విజ్ఞాన శాస్త్రవే త్తల పరిశోధన ప్రతిభను అత్యున్నత స్థాయిలో ఇనుమడింప చేసిన వ్యక్తుల్లో సర్ సి.వి రామన్ అగ్రగన్యుడన్నారు. వైజ్ఞాని క ఆవిష్కరణతో భారతీయులకు నోబెల్ రావడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులందరూ సద్వినియోగం తెలు సుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసి న సైన్స్ నమూనా ప్రదర్శించడం జరిగిందన్నారు. ప్రత్యేక ఆకర్షణగా మారిన హృదయ పనితీరు నమూనా సోలార్ ఎనర్జీ సౌర మండలం పైథాగరస్ థిరమ్ నిలిచాయన్నారు. సైన్స్ ఉపాధ్యాయులందరికీ శాలువాలతో సన్మానించారు. అబాకస్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విదా ్యర్థులకు జ్ఞాపిక లను బహుకరించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావ టానికి సహకరించిన తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలి

- సర్వేనెంబర్ 968, 969, 971లో ఇండ్లు నిర్మిస్తున్న వారిపై చర్య తీసుకోవాలి
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో డిప్యూటీ తహసిల్దార్‌కి వినతి



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ పట్టణంలోని ప్రభుత్వ భూములను కాపాడాలని, సర్వే నెంబర్ 968, 969, 971లో భూమి కబ్జా చేసి ఇండ్లు నిర్మిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని, పనులను వెంటనే నిలిపివేయాలని సీపీఐ(ఎం) పటాన్ చెరు ఏరియా కమిటీ కార్యదర్శి నాయిని నరసింహా రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయంపై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున కబ్జాకు గురవుత ున్నాయని.. గతంలో అనేక సందర్భాల్లో ప్రభుత్వ అధికార ులకు విన్నవించారన్నారు. లక్షల రూపా యల విలువైన ప్రభుత్వ భూములను రాజకీయ నాయకుల, ప్రభుత్వ అధికారుల అండదండలతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు పెద్ద ఎత్తున కబ్జాలు చేసి ఇల్లు నిర్మిస్తున్నారని విమర్శిం చారు. అనేక సందర్భాలలో అధికారులు హడావుడి చేస్తూ కూల్చి వేసి చేతులు దులుపుకుంటు న్నారు.. కానీ తిరిగి అదే స్థలాలలో నిర్మాణాలు చేస్తున్నారు. చెరువులు, కుంటలు ,కాలువలు, దేవాలయ భూములు, స్మశాన వాటికలు, అనేక కాలనీలలో పార్కుల స్థలాలు ఆక్రమించి నిర్మాణాలు చేసి అమ్ముకుంటున్నారన్నారు. ఇప్పటికైనా అధికారులు ఆక్రమి ంచిన స్థలాలను తిరిగి స్వాధీనం చేసుకోవాలని అక్రమ దారులపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల పార్టీ ఆధ్వర్యంలో పౌర సంఘాలను, ప్రజాస ంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. పార్టీ మండల నాయకులు జార్జ్, వీరస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగల పట్ల బీజేపీ వివక్ష చూపుతోంది



నవతెలంగాణ-జహీరాబాద్

బీజేపీ ప్రభుత్వం మాదిగల పట్ల పూర్తిస్థాయిలో వివక్షత చూపుతోందని ఎంఎస్‌పి నాయకులు అబ్రహం మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసిస్తూ తలపెట్టిన సంగ్రామ యాత్ర రెండో విడత పాదయాత్రను మాదిగ జర్నలిస్ట్ ఫోరం జహీరాబాద్ అధ్యక్షుడు నవీన్ కిందిదొడ్డి మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. మార్చి 15న పటాన్ చెరులో జరిగే హైదరాబాద్, ముంబాయి రహదారి దిగ్బంధన కార్యక్రమానికి ఎమ్మార్పియస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాస్వామిక వాదులు పెద్దఎత్తున పాల్గొనాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివ మాదిగ పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతను కల్పిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని బిజెపి ప్రభుత్వం కనీసం ఈ పార్లమెంట్ సమావేశాల్లోనైనా తన మాటను నిలబెట్టుకోవాలన్నారు. లేని యెడల మాదిగ సత్తా చూపిస్తామని డిమాండ్ చేశారు. ఈ పాదయాత్రలో ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ, కో-కన్వీనర్ చిరంజీవి మాదిగ, ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ పోట్ల్టోళ్ల వెంకటేశ్, ఎం.ఎస్.పి జహీరాబాద్ నాయకులు జైరాజ్, ఎమ్మార్పియస్ జహీరాబాద్ నాయకులు పులేగరి సుకుమార్, ఎంఈఎఫ్ సీనియర్ నాయకులు రాం చందర్, ఎమ్మార్పియస్ ఆందోల్ నాయకులు అలిగె రాజు, సంగేరి మురళి, సంగేరి విజయ్, వీఎచ్‌పియస్ హత్నూర మండల అధ్యక్షుడు తుమ్మళ్ల యాదగిరి, ఎంఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి మహేష్, ఎంఎస్ఎఫ్ నాయకులు పొట్లగళ్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు బారెడు.. అమలు బెత్తెడు

నవతెలంగాణ-కంది



డబుల్ బెడ్ రూం ఇండ్ల విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు 'హామీలు బారెడు.. అమలు బెత్తెడు' అన్న చందంగా ఉన్నదని సీపీఐ(ఎం) మండల నాయకులు ఆరోపించారు. మండలంలోని ఆరుట్ల గ్రామంలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సీపీఐ(ఎం) మండల బృందం మంగళవారం సందర్శించి నిర్మాణ పనులు పరిశీలించింది. ఈ సందర్భంగా బృంద సభ్యులు మాట్లాడుతూ.. 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. అర్హులందరికీ డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తామని గొప్పలు చెప్పిందని.. కానీ నేటికీ ఇది అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ఆరుట్ల గ్రామంలో నిర్మిస్తున్న ఇండ్లు పూర్తి కావడానికి ఇంకెన్నేండ్లు పడుతుందని ప్రశ్నించారు. ఇంటి నిర్మాణాలు నాణ్యత లేకుండా జరుగుతున్నాయని, కట్టిన ఇటుకలు, కిటికీలు, గోడలు కూలిపోతున్నాయని.. నిర్మాణంలో లోపాలు ఉన్నాయన్నారు. ఇండ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి.. అర్హులైన పేదలకు ఇండ్లు కేటాయించాలన్నారు. లేని యెడల అర్హులతో ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. పార్టీ మండల కార్యదర్శి ఎన్.శ్రీనివాస్, నాయకులు బి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బైరి నరేష్‌పై దాడికి పాల్పడ్డ వారిని శిక్షించాలి





నవతెలంగాణ-సంగారెడ్డి

భారత నాస్తిక సమాజం రాష్ట్ర అధ్యక్షుడు బైరి నరేష్‌పై బీజేపీ, ఆర్ఎస్ఎస్, భజరంగ్‌దళ్, హిందూవాహిని కార్యకర్తలు మూకుమ్మడిగా పోలీస్ వాహనంలోకి చొరబడి విచక్షణారహితంగా దాడిచేయడాన్ని సీపీఐ(ఎం) సంగారెడ్డి ఏరియా కమిటీ, కేవీపీఎస్ సంగారెడ్డి జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు సీపీఐ(ఎం)సంగారెడ్డి ఏరియా కమిటీ కన్వీనర్ యాదగిరి, కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ వేర్వేరుగా మాట్లాడారు. అందరికీ తమ సిద్ధాంతాలు, నమ్మకాలను చట్టానికి లోబడి ప్రచారం చేసు కునే హక్కు పౌరులకు రాజ్యాంగం కల్పించిందన్నారు. హన్మ కొండ ఆదర్శ లా కళాశాలలో మొదటి సంవత్సరం చదువు తున్న నరేష్, అంబేద్కర్ భవన్‌లో విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీలో పాల్గొనేందుకు వెళ్లగా.. బీజేపీ, దాని అనుబంధ సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడ గుమికూడిన విషయాన్ని నరేష్ గమనించి పోలీసుల రక్షణ కోరారు. పోలీస్ సిబ్బంది రక్షణతో పోలీస్ వాహనంలో ఉండగానే, వాహనాన్ని అడ్డగించి విచక్షణారహితంగా దాడి చేయడంతో నరేష్ గాయాల పాలయ్యాడన్నారు. పోలీసులు అడ్డుకోకపోతే నరేష్ ప్రాణాలకే ముప్పు కలిగేదన్నారు. ఈ కాలంలో మతోన్మాదుల దాడులు, అరాచకాలు పెట్రేగుతు న్నాయన్నారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణానికి భంగం కల్గించే ఈ తరహా దాడులను ప్రజాస్వామ్యవాదులంతా ప్రతిఘటించాలన్నారు. గతంలో తాను చేసిన వ్యాఖ్యల పట్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతింటే దానికి క్షమాపణ కూడా కోరిన నరేష్‌పై ఈ రకంగా వెంటాడి, వేటాడి దాడికి పూను కోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారిపట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.

ఆదర్శ పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-పుల్కల్



పుల్కల్ మండల పరిధిలోని బస్వాపూర్ గ్రామ శివారులో గల ఆదర్శ పాఠశాల, కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా డీఈఓ కార్యాలయంలో సూపరింటెడెంట్ సురేఖకు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇక్కడి ఆదర్శ పాఠశాలలో విద్యను అభ్యసించేందుకు సదాశివపేట, సంగారెడ్డి, జోగిపేట, పట్టణాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు వస్తుంటారన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి ఎఫ్‌సిబా పదేండ్లు నుండి ఇక్కడే విధులు నిర్వహిస్తున్నప్పటికీ విద్యార్థుల సమస్యలను ఏనాడూ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. విద్యార్థులకు తాగేందుకు మంచినీటి శుద్ధి పరికరాన్ని ప్రభుత్వం అందజేసినా.. అది వినియోగించకపోవడంతో తుప్పు పట్టి పోయిందన్నారు. అంతేకాకుండా 2018 లో షార్ట్ సర్క్యూట్ వల్ల పాఠశాలలో విద్యుత్ వైర్లు పూర్తిగా కాలిపోవడంతో విద్యార్థుల గదుల్లో కరెంటు లేక చీకట్లోనే చదువుకుంటున్నారు. అదే పాఠశాలలో ప్రిన్సిపాల్ గదిలో మాత్రం విద్యుత్ సరఫరా ఉం డడం ఎంతవరకు సమంజసమన్నారు. అంతేకాకుండా పాఠశాల ఆవరణలో అపరిశుభ్రత ఎక్కడ బడితే అక్కడ చెత్త చెదారం ఉన్నదని.. దీంతో విద్యార్థులు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉన్నదన్నారు. లక్షలు వెచ్చించి నిర్మించిన వసతి గృహం నిరుపయోగంగా ఉండడంతో.. అసాంఘిక కార్యక్రమాలు మద్యం ప్రియులకు అడ్డగా మారడం దురదృష్టకరమన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్‌ను వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శశాంత్, సంగారెడ్డి నగర కార్యదర్శి శ్రీకాంత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.